ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 29, మే 2026 16 పేజీలు



## రైతుల సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

మోడల్ సోలార్ గ్రామాల పథకంలో తొలి విడతగా రాష్ట్రంలో 81 గ్రామాల ఎంపిక

నిరంతరాయ విద్యుత్ సరఫరా

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

2వ పేజీలో...









# రైతుల సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

**బోనకల్, ప్రభాతవార్త :**

పర్యావరణ పరిరక్షణతో పాటు రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గురువారం ఖమ్మం జిల్లా బోనకల్ మండలం గార్లపాడు గ్రామంలో మోడల్ సోలార్ గ్రామాల పథకంలో భాగంగా వ్యవసాయ మోటార్లకు ఏర్పాటు చేసిన 7.5 కిలోవాట్ సోలార్ ప్లాంట్లను ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం0్బ భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రీన్ ఎనర్జీని ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్రంలో మోడల్ సోలార్ గ్రామాల కార్యక్రమం క్రింద రాష్ట్రంలో తొలి విడతలో 81 గ్రామాలను ఎంపిక చేసి ప్రతి గృహానికి 2 కిలోవాట్ల సోలార్ ప్యానెల్లు, వ్యవసాయ మోటార్లకు 7.5 కిలోవాట్ల సోలార్ ప్యానెల్లను మొత్తం 1380 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపట్టామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 27 గ్రామాల పరిధిలో 445 కోట్ల వ్యయంతో 16,837 గృహాలు, 4,371 వ్యవసాయ మోటార్లకు సోలార్ ప్యానెల్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా ద్వారా వ్యవసాయం, మ్యానుఫ్యాక్చరింగ్, సర్వీస్ రంగాలు మరింత అభివృద్ధి చెందుతాయని, తద్వారా రాష్ట్ర పురోగతి వేగవంతంఅవుతుందని పేర్కొన్నారు. 202324లో రాష్ట్ర పీక్ విద్యుత్ డిమాండ్ 15 వేల మెగావాట్లు మాత్రమే ఉండగా ప్రస్తుతం అది 18,542 మెగావాట్లకు చేరుకుందని, కేవలం రెండున్నర సంవత్సరాల్లో 3 వేల మెగావాట్లకు పైగా డిమాండ్ పెరిగినా ఎక్కడా చిన్న అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అందిస్తున్నామని తెలిపారు. విద్యుత్ అవసరాలను ముందుగానే అంచనా వేసి ఉత్పత్తి పెంపు, అదనపు లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల నిర్మాణం చేపట్టడం వల్ల విద్యుత్ గ్రిడ్ ఎక్కడా కుప్పకూలకుండా సరఫరా జరుగుతోందన్నారు. పీక్ డిమాండ్ ఎంత పెరిగినా అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన విద్యుత్ అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నాణ్యమైన విద్యుత్ సరఫరా కారణంగా రాష్ట్రంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగిందని, అంచనాలకు మించి ధాన్యం, మొక్కజొన్న కొనుగోళ్లు జరుగుతున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన ప్రతి పంటను మద్దతు ధరతో కొనుగోలు చేస్తోందని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. అకాల వర్షాల కారణంగా కొన్నిచోట్ల ధాన్యం తడిసినా ప్రభుత్వం వెంటనే స్పందించి తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 9214 మెట్రిక్ టన్నుల తడిసిన ధాన్యాన్ని గుర్తించి చివరి గింజ వరకు మద్దతు ధరతో కొనుగోలు చేసి రైతులకు చెల్లింపులు చేస్తామని, ఆ ధాన్యాన్ని బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తామని తెలిపారు. రైతులు కన్నీళ్లు పెట్టుకోకుండా ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. గత రెండున్నర సంవత్సరాలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పలు మార్లు కేంద్ర పౌరసరఫరాల మంత్రితో పాటు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లను కలిసి తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేసిన మొత్తం ధాన్యాన్ని ఎఫ్‌సీఐ ద్వారా స్వీకరించాలని కోరినా సానుకూల స్పందన రాలేదన్నారు. తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యంలో భారత ఆహార సంస్థ కేవలం సగం మాత్రమే కొనుగోలు చేస్తోందని, దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసేలా భాజపా నాయకులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఖరీఫ్ 202526లో కేంద్ర ప్రభుత్వం 60 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యం ఇవ్వగా తెలంగాణ ప్రభుత్వం 71.86 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందన్నారు. రబీ సీజన్‌లో కేంద్రం 51.60 లక్షల మెట్రిక్ టన్నుల లక్ష్యం నిర్దేశించగా ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం 57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని, మరో 75 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు కార్యాచరణ అమలు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం కొనుగోలు చేసిన మొత్తం ధాన్యాన్ని భారత ఆహార సంస్థ ద్వారా కేంద్ర ప్రభుత్వం తీసుకోవాలని డిప్యూటీ సీఎం డిమాండ్ చేశారు. కేంద్రం నిర్దేశించిన లక్ష్యానికి మించి ధాన్యం కొనుగోలు చేయడం వల్ల తెలంగాణ ప్రభుత్వం రైతులకు 17 వేల కోట్లు మద్దతు ధర కింద చెల్లించిందన్నారు. గత పాలకులు 2014 నుంచి 2023 వరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారో, గత రెండున్నర సంవత్సరాల్లో తమ ప్రభుత్వం ఎంత కొనుగోలు చేసిందో లెక్కలతో సహా చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అని, మహానేత వైఎస్సార్ ఈ పథకాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వం మద్దతు ధరతో పాటు సన్నరకం వడ్లకు అదనంగా రూ.500 బోనస్ అందిస్తోందన్నారు. మొక్కజొన్న పంటను మద్దతు ధరతో కొనుగోలు చేయడం వల్ల ప్రతి రైతు 20 వేల నుంచి 25 వేల వరకు లాభపడ్డారని తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాలకు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం రాగా, 2 లక్షల 67 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర చెల్లించడం జరిగిందన్నారు. చింతకాని, ముదిగొండ, బోనకల్ మండలాల్లో ధాన్యం కొనుగోలు కొంత మేరకు పెండింగ్‌లో ఉందని, మరో వారం రోజుల్లో పూర్తిస్థాయిలో కొనుగోళ్లు పూర్తి చేస్తామని తెలిపారు. ధాన్యం రవాణా కోసం ఎవరికి ఎలాంటి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. సీరియల్ నెంబర్ వారీగా లారీలను పంపిస్తూ రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుబడి చేసుకునే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. ధాన్యం రవాణా కోసం డబ్బులు అడిగితే వెంటనే ఫిర్యాదు చేయాలని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, రెడ్కో ఎండీ అనిల, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుడా చైర్మన్ పువాళ్ళ దుర్గాప్రసాద్, ఎన్పీడీసీఎల్ ఎస్ ఈ శ్రీనివాస చారి, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

**కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

**కొత్తగూడెం, మే 28 ప్రభాతవార్త**



త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగను అందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని, సమాజంలో ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి ఉండాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా గురువారం లక్ష్మీదేవిపల్లి మండలం లోని బోడగుట్ట ఏరియాలో ఉన్న ఈద్గాను ఆయన సందర్శించి, అక్కడ జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లిం సోదర కుటుంబాలను కలిసి వారికి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వాలు వెల్లివిరియాలని, అందరూ సోదరభావంతో మెలగాలని ఆకాంక్షించారు. దేశంలో భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారని, మైనార్టీలపై దాడులకు తెగబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దాడులు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటివని, సమాజంలో శాంతియుత వాతా వరణాన్ని దెబ్బతీసే ఇలాంటి చర్యలను ప్రతి ఒక్కరూ తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి మురళి, మైనార్టీ సంఘాల నాయకులు నయీమ్ ఖురేషి, అబిద్ హుస్సేన్, అబ్దుల్ రబ్, అన్వార్ పాషా, యాసీన్, ఎండి యూ సుఫ్, ఖమర్, ఫారూఖ్, అమీర్ ఖాద్రి, జహీర్ పాల్గొన్నారు.

# రూ.1.50కోట్లతో చింతల చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు

**చెరువును మరింత ఆధునీకరించి, సుందరంగా తీర్చిదిద్దుతాం**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**చుంచుపల్లి, మే 28 ప్రభాతవార్త:**



చుంచుపల్లి మండల, విద్యానగర్ పంచాయతీ పరిధిలోని చింతల చెరువు చుట్టూ రూ.1.50కోట్లతో వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు కృషి జరుగుతోందని, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే ప్రభుత్వానికి పంపి అనుమతులు మంజూరు చేయించడం జరిగిం దని, నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం ఆయన చింతల చెరువును క్షేత్రస్థాయిలో సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతల చెరువును మరింత ఆధునీకరించి, అద్భుతంగా సుందరీ కరిస్తామని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలకు ఆహ్లాదాన్ని అందించేందుకు ఎంతగానో ఉపయో గపడే విధంగా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. స్థానికులకు మెరుగైన వసతులు కల్పించడమే తమ లక్ష్య మని ఆయన పేర్కొన్నారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు వాసిరెడ్డి మురళి, సర్పంచి శాంతి శ్రీ, భాగం నాగమణి, మాధవరావు, తాటి కృష్ణ వేణి, ఏపూరి కృష్ణమూర్తి, కె రామారావు, కృష్ణ, నర్సింహారావు, సురేష్, గంగయ్య, భద్రం, ప్రసాద్, చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# రామయ్య సేవలో మంత్రి సీతక్క

**భద్రాచలం ప్రభాతవార్త**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి వారిని గురువారం రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ మరియు పంచాయతీరాజ్ శాఖల మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క) దర్శించు కున్నారు. భద్రాచలం కు చేరుకున్న ఈమెకు ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు సాదర స్వాగ తం పలికారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న సీతక్కకు దేవస్థానం మర్యాదలతో కార్యనిర్వహణా ధికారి కే.దామో దర్‌రావు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ముందుగా సీతక్క ధ్వజపీఠమును దర్శించు కుని అంతరా యం చుట్టూ ప్రదక్షిణ గావిం చారు. అంతం ాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు భద్రా చలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవ స్థాన ప్రాసస్త్యాన్ని వివరిం చారు. అనంతరం బేడ మండపం ఎడమవైపున గల శ్రీ సీతారామ చంద్రుల విగ్రహం వద్ద వేద పండి తులు వేదాశీర్వచనం అందజేశారు. కార్యనిర్వాహణా ధికారి దామోదర్ రావు శ్రీ స్వామి వారి చిత్రపటాన్ని, మహా లడ్డు ప్రసాదాన్ని, కళ్యాణ అక్షతలను బహుకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనెం కృష్ణ దొర, డి.ఎస్.పి అరుణ్ కుమార్, సిఐ నాగరాజు పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కతో పినపాక ఎమ్మెల్యే పాయం భేటీ

**సారపాక, ప్రభాతవార్త:**

పినపాక నియోజకవర్గ ప్రజా సమస్యలు, సంక్షేమ కార్యక్రమాల అమలుపై రాష్ట్ర మంత్రి సీతక్కతో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు బుధవారం మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. సారపాకలోని ఐటీసీలో జరిగిన ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గ అభివృద్ధికి సంబంధి ంచిన పలు విషయాలను మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లారు. నియోజక ిర్గంలో చేపట్టాల్సిన పనులు, పెండింగ్ సమస్యల పరిష్కారానికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. అదేవిధంగా ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై మంత్రి సీతక్కకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అభినందనలు తెలిపారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావ్, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువజన ఉపాధ్యక్షులు ఎడమ కంటి సుధాకర్ రెడ్డి, పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గాలివాన బీభత్సం

**దమ్మపేట రూరల్ మే 28 ప్రభాతవార్త**

మండల వ్యాప్తంగా గురువారం ఉదయం ఈదురు గాలులతో కూడిన వర్షం 30 నిమిషాల్లో బీభత్సం సృష్టించింది. భారీ ఈదురు గాలుల దాటికి చెట్లు విరిగి విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. దీనితో మండల కేంద్రంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. గాలివాన బీభత్సానికి పోలీస్ స్టేషన్ వద్ద భారీ వృక్షం నేలకొరిగింది. విద్యుత్ స్తంభం విరిగి వైర్లు తెగిపడ్డాయి. కొత్తపేట, మోడల్ కాలనీలలో నేలకొరిగిన చెట్లు. బ్రాందీ షాపు వద్ద రేకుల షెడ్డు రేకులు లేచిపోయాయి. విద్యుత్తు స్తంభాలు విరగడంతో ట్యాంకుల నుంచి నీటి సరఫరా ఆగిపోయింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో త్రాగటానికి నీళ్లు లేక ప్రజలు నానా అవస్థలు ఎదుర్కొన్నారు. మామిడి, అరటి రైతులు తీవ్రంగా నష్టపోయారు. గాలి బీభత్సానికి దమ్మపేట గ్రామానికి చెందిన పానుగంటి చిట్టిబాబు, నాలుగు ఎకరాలు అరటి తోట చిట్యాల సీతామహాలక్ష్మి ్మ రెండున్నర ఎకరాలు అరటి తోట నేలకొరిగింది. చేతికొచ్చిన అరటి పంట నేలకొరవడంతో రైతులకు అపార నష్టం వాటిల్లింది. పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. గాలి వానకు ధ్వంసమైన ప్రదేశాలను పంచాయతీ సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబులు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీను, వార్డు సభ్యులతో కలిసి గ్రామంలోని చెట్లు, విద్యుత్ స్తంభాలు పడిపోయిన ప్రాంతాలను గుర్తించి చర్యలు చేపట్టారు. విద్యుత్ అధికారులు యుద్ధ ప్రతిపాదికన విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. మరోపక్క జాతీయ రహదారిపై పడిన చెట్లను ఎస్సై రాజేష్ కుమార్, తన సిబ్బందితో కలిసి దగ్గరుండి ట్రాఫిక్ కి ఎటువంటి అంతరాయం లేకుండా జెసిబి సహాయంతో రోడ్డుపై చెట్లను తొలగించారు. భారీ వృక్షాలు విద్యుత్ స్తంభాలు పడిపోవడంతో చెట్లు తొలగిస్తూ విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేస్తూ విద్యుత్ సిబ్బంది శ్రమిస్తూనే ఉన్నారు. రేకుల షెడ్లు పూరి గుడిసెల్లో ఉంటున్న వారు అరగంట పాటు ప్రాణాలను చేతుల్లో పెట్టుకుని బిక్కు బిక్కు మంటూ గడిపారు. ఉక్కపోతలతో అల్లాడుతున్న జనానికి కొద్దిగా ఉపశమనం కలిగించిన గాలివాన సృష్టించిన బీభత్సానికి ప్రజలు భయభ్రాంతులకు గురయ్యారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకుడు కాలం వీరభద్రరావు మృతి

*మధిర మే 28 ప్రభాతవార్త*

రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, టివిఎం పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం నాయకులు కాలం వీరభద్రరావు (90) గురువారం వేకువ జామున మధిరలోని ఆయనస్వగృహంలో కన్నుమూశారు. ఆయన మృతి పట్ల రిటైర్డ్ ఉద్యోగులు, స్నేహితులు, స్థానిక ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సేవా భావంతో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన వీరభద్రరావు అందరికీ ఆదర్శంగా నిలిచారని పలువురు గుర్తు చేసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

## రైల్వే ట్రాక్ పై చిద్రమైన మృతదేహం.

### మార్చురుకి తరలించిన అన్నం శ్రీనివాసరావు

*ఖమ్మం అర్బన్,మే28(ప్రభాత వార్త )*

రైల్వే ట్రాక్ పై చిద్రమైన మృతదేహాన్నీ మార్చురుకి తరలించినసంఘటన గురువారం చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే బుధవారం రాత్రి జోద్పూర్ ఎక్స్ప్రెస్ రైలు నుండి బోనకల్ నాగులవంచ రైల్వే స్టేషన్ల మధ్యలో మధ్యప్రదేశ్ రాష్ట్రం నిముచ్ జిల్లా మానస గ్రామానికి చెందిన అర్జున్



బంజారా వలస కూలీగా స్వస్థలం నుండి చెన్నై వెళుతూ రాత్రి కోయంబత్తూర్ ఎక్స్ప్రెస్ నుండి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందినాడు మృతదేహం ముక్కలు ముక్కలై ఉన్నది మృతుడి వెంట తన సమీప బంధువులు నలుగురు ప్రయాణం చేస్తూ ఉన్నారు ఇతడు రైలు నుండి జారిపడిన విషయం తోటి ప్రయాణికులు తెలియపరచగా సమీప బంధువులు ట్రైన్ ని ఆపేసి బోనకల్ మొటమర్రి మధిర రైల్వే స్టేషన్ మాస్టర్లకు సమాచారం ఇచ్చి రైలు పట్టాల వెంట మృతదేహం కొరకు వెతికినారు. గురువారం ఉదయం మృతదేహం బోనకల్లు నుండి నాగులవంచవైపు డౌన్లైన్ రైలు పట్టాల మధ్యలో కనిపించగా రైల్వే పోలీస్ వారికి సమాచారాన్ని ఇచ్చి ఖమ్మం జిఆర్పి పోలీస్ వారు ఘటనా స్థలం వద్దకు చేరుకొని మృతదేహాన్ని ఘటనా స్థలం నుండి ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించుట కొరకు ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ కి సమాచారం అందించారు ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఖమ్మం నుండి అన్నం ఫౌండేషన్ అంబులెన్స్ తో ఘటనా స్థలం వద్దకు చేరుకొని మృతదేహం వద్దకు చేరుకొని రైల్వే పోలీసు హెడ్ కానిస్టేబుల్ ఆళ్ల సత్యనారాయణ రెడ్డి, కానిస్టేబుల్ రామకృష్ణ, కుటుంబ సభ్యుల సమక్షంలో మిట్ట మధ్యాహ్నం ఆ యువకుడి మృతదేహ ముక్కలన్నీ ఏరుకొని మూటగట్టుకుని రెండు కిలోమీటర్లు ఘటనా స్థలం నుండి రోడ్డు వరకు కర్రకట్టుకొని అక్కడి నుండి ఫౌండేషన్ అంబులెన్స్ లో ఖమ్మం వైద్యశాల మార్చరికి తరలించి భద్రపరిచారు.

## ట్రాక్టర్ ట్రక్కు ఢీకొని వ్యక్తి మృతి

*పెనుబల్లి, మే 28, ప్రభాతవార్త*

పెనుబల్లి మండలం ముత్తుగూడెం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తిరువూరు కి చెందిన అడుసుమల్లి సుబ్రహ్మణ్యం (69) మృతి చెందాడు. వివరాలిలా వున్నాయి. సుబ్రహ్మణ్యం కల్లూరు మండలం ముగ్గ వెంకటాపురం గ్రామంలో తన పొలం చూసేందుకు వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో ద్విచక్ర వాహనంపై వస్తు ముత్తగూడెం వద్ద రోడ్డు ప్రక్కన ఉన్న ట్రాక్టర్ ట్రక్కు గమనించకుండా దాన్ని ఢీకొట్టడంతో సుబ్రహ్మణ్యం కు తీవ్ర గాయాలయ్యాయి. సుబ్రహ్మణ్యాన్ని తిరువూరు ఆసుపత్రిలో వైద్యం కొరకు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం సాయంత్రం మరణించాడు. ఈ మేరకు కుటుంబ సభ్యులు పెనుబల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## చెట్లను తగలబెట్టే నిరక్ష్యం.. తృటిలో తప్పిన ప్రాణాపాయం!

*వైరా రూరల్ మే 28 (ప్రభాతవార్త)*

ఖమ్మం జిల్లా వైరా మండలం రెబ్బవరం గ్రామం వద్ద ఘోర ప్రమాదం: టీజీఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు కారుపై పడ్డ భారీ కొమ్మ. బోల్తా కొట్టిన ఫార్చునర్, పంట పొలాల్లో వ్యర్థాలను కాల్చడం, రోడ్డు పక్కన చెట్లకు నిప్పు పెట్టడం ఎంత ప్రమాదకరమో హెచ్చరించే మరో ఘోర ఉదంతం గురువారం వెలుగుచూసింది. టిజిఓ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు ప్రయాణిస్తున్న ఫార్చునర్ కారు ప్రమాదానికి గురైంది. వైరా మండలం రెబ్బవరం గ్రామం సమీపంలో రోడ్డు పక్కన ఉన్న ఒక పెద్ద



చెట్టుకు ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టారు. మంటల తాకిడికి ఆ చెట్టు లోపల పూర్తిగా కాలిపోయి బలహీనపడింది. సరిగ్గా ఏలూరి శ్రీనివాసరావు కారు ఆ ప్రాంతాన్ని దాటుతున్న సమయంలో, ఒక్కసారిగా ఆ చెట్టు భారీ కొమ్మ విరిగి కారుపై పడింది. దీంతో నియంత్రణ కోల్పోయిన ఫార్చునర్ కారు రోడ్డుపైనే బోల్తా కొట్టింది. కారు అద్దాలు పూర్తిగా పగిలిపోయి వాహనం తీవ్రంగా దెబ్బతిన్నప్పటికీ, అదృష్టవశాత్తూ కారులో ఉన్న ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు. తృటిలో ఒక పెద్ద ప్రాణాపాయం తప్పింది. ఇప్పటికైనా మారదాం.. ప్రాణాలను పణంగా పెట్టొద్దు, పొలాల్లో నిప్పు పెట్టకండి: పంట కోతల తర్వాత చేలల్లో మిగిలిన వ్యర్థాలను, గడ్డిని తగలబెట్టడం వల్ల ఆ మంటలు రోడ్డు పక్కన ఉన్న చెట్లకు వ్యాపిస్తున్నాయి. చెట్లను కాల్చడం నేరం:పచ్చని చెట్లను, రోడ్డు పక్కన నీడనిచ్చే మహావృక్షాలను కాల్చడం వల్ల అవి లోపల గుల్లబారి ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి ఏర్పడు తోంది. ప్రయాణికులకు శాపం:మీ చిన్న నిరక్ష ్యం రోడ్డుపై వెళ్లే అమాయక ప్రయాణికుల ప్రాణాలను బలితీసుకునే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా పంట పొలాలను, రోడ్డు పక్కన ఉన్న చెట్లను తగలబెట్టే అలవాటును మానుకోండి. ప్రకృతిని రక్షి ంచండి.. తోటి మానవుల ప్రాణాలను కాపాడండి.

## పేటలో ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు

### పాల్గొన్న నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కట్రం స్వామి దొర

*అశ్వరావుపేట రూరల్, మే 28, ప్రభాతవార్త:*

అశ్వరావుపేట నియోజకవర్గ కేంద్రంలోని రింగ్ రోడ్డు జంక్షన్ వద్ద మహానటుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలను గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అశ్వరావుపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కట్రం స్వామి దొర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రింగ్ రోడ్డు నందు ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కట్రం స్వామి దొర



మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఆయన ప్రవేశపెట్టిన పథకాలు ఇప్పటికీ ఆదర్శనీయమని గుర్తుచేశారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో అశ్వరావుపేట పట్టణ, మండల పరిధిలోని ఎన్టీఆర్ అభిమానులు, తెలుగు తమ్ముళ్లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నివాళులర్పించారు.

## వివోఏ సమస్యల పరిష్కారం కోసం ఒంటి కాలిపై నిరసన.....

### శాంతియుత ఆందోళన ఏడవ రోజుకు చేరిన..

*తల్లాడ 28 ప్రభాతవార్త*

తల్లాడ దేవరపల్లి జాతీయ రహదారి ప్రక్కన ఎండను సైతం లెక్కచేయకుండా మహిళలు తమ న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని ఒంటి కాలిపై శిబిరంలో నిరసన కార్యక్రమం చేపట్టినారు తమకు కనీస వేతనం 20 వేల రూపాయలు ఇవ్వాలని హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని అర్హులైన వారికి సిసి పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేసినారు. ఇంత జరుగుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టుగా చర్చలకు పిలవకుండా పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని ప్రభుత్వం ఇలానే మండివైఖరిని అవలంబిస్తే మరికొన్ని రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని అన్నారుఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ. వివోల అధ్యక్షురాలు డి సుజాత. కార్యదర్శి బి భాను శ్రీ. కోశాధికారి వీ కళావతి. ఉపాధ్యక్షురాలు కే విజయ లక్షి ్మ. సహాయ కార్యదర్శి అనసూర్య. వర్కింగ్ ప్రెసిడెంట్ నాగ ప్రసన్న .గౌరవ అధ్యక్షురాలు వెంకటలక్షి ్మ తదితరులు పాల్గొన్నారు.






## విద్యుత్ షాక్ తో గొర్రె మృతి

### తృటిలో తప్పించుకున్న రైతు

### మరో నాలుగు గొర్రెలను కాపాడిన రైతు

*నేలకొండపల్లి, మే 28 ప్రభాతవార్త:*

విద్యుత్ షాక్ తో ఓ గొర్రె మృతి చెందగా, మరో నాలుగు గొర్రెలను కాపాడి రైతు ప్రమాదం నుంచి తప్పించుకున్నాడు. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని



రాయగూడెం గ్రామానికి చెందిన లింగనబోయిన హుస్సేన్ గొర్రెల మందను రోజు మాదిరిగానే గురువారం గ్రామ శివారులోకి మేతకు తీసుకెళ్లాడు. గత రెండు రోజుల క్రితం ఆకాల వర్షం గాలి దుమారంకు విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. కానీ విద్యుత్ శాఖ అధికారుల నిరక్ష ్యం వలన ఆ తీగలను పైకి లాగకుండా అలానే వదిలివేశారు. మేతకు వెళ్లిన గొర్రెలు ప్రమాదవశాత్తు నేల వాలిన విద్యుత్ తీగను తగిలాయి. ఐదు గొర్రెలు ఒకేసారి ప్రమాదం కు గురైయ్యాయి. రెప్పపాటు లో తీగనుతాకకుండా ప్రమాదం ను గ్రహించి రైతు హుస్సేన్ అప్రమతమయ్యాడు. కర్ర సహాయంతో నాలుగు గొర్రెలను కొట్టి కాపాడాడు. ఒక గొర్రె అక్కడిక్కడే మృతి చెందింది. దీంతో రైతుకు దాదాపు రూ.40 వేల వరకు నష్టం వాటిల్లింది. విద్యుత్ అధికార్ల నిరక్ష ్యం కారణంగా ప్రమాదం జరిగింది. తృటిలో పెను ప్రమాదం తప్పింది. బాధిత రైతుకు నష్టపరిహారం చెల్లించాలని బాధిత రైతు లింగబోయిన హుస్సేన్ కోరారు.

## గ్రామదీపికల సమ్మె శిభిరంలోకి దూసుకెళ్లిన బైక్

### మద్యం మత్తులో అతి వేగంతో దూసుకు వెళ్లిన వైనం

### ముగ్గురు గ్రామదీపికలకు తీవ్ర గాయాలు

*నేలకొండపల్లి, మే 28 ప్రభాతవార్త:*

గ్రామ దీపికల నిరవధిక సమ్మె శిభిరం లోకి బైక్ దూసుకెళ్లిన ఘటనలో ముగ్గురు గ్రామ దీపికలకు తీవ్ర గాయాలైయ్యాయి. గాయపడిన గ్రామదీపికలను మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. గత కొద్ది రోజులుగా తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామదీపికలు నేలకొండపల్లి లోని పీఎస్ఆర్ సెంటర్ నందు నిరవదిక సమ్మెను చేపట్టారు. కాగా, గురువారం మద్యం మత్తులో ఓ వ్యక్తి బైక్ పై అతి వేగంగా నడుపుతూ ప్రమాదవశాత్తు శిభిరంలోకి దూసుకెళ్లింది. అప్పటి వరకు నిరవధిక సమ్మె దీక్షలో కూర్చున్న గ్రామదీపికలు ఒక్కసారిగా శిభిరం నుంచి పరుగులు తీశారు. భయంతో వణికిపోయారు. శిభిరంలోకి బైక్ దూసుకరావటంతో గ్రామదీపికలు ఉమామహేశ్వరీ, చంద్రకళ. రమలు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన గ్రామ దీపికలను సహాచర గ్రామదీపికలు వైద్యం కోసం స్థానిక ప్రభుత్వ హస్పిటల్ కు తీసుకెళ్లారు. ప్రథమ చికిత్స అనంతరం, మెరుగైన వైద్యం కోసం గాయపడిన గ్రామ దీపికలను 108 అంబులెన్స్ వాహానంలో ఖమ్మం ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. మద్యం మత్తులో బైక్ నడిపిన వ్యక్తిని నేలకొండపల్లి పోలీసులకు అప్పగించారు. కాగా, నిరవధిక సమ్మె శిభిరం లో ప్రమాదం జరిగి ముగ్గురు గ్రామ దీపికలకు తీవ్ర గాయాలైనప్పటకీ స్థానిక ఐకేపీ ఏపీయం, సీసీలు ఎవ్వరు స్పందించకపోవటం, పరామర్శ చేయకపోవటం గమనార్హం. నిరవధిక సమ్మె దీక్ష శిభిరంను ఐకెపి కార్యాలయం వద్ద వేయకుండా ఏపీయం అడ్డుకోవటం వలనే గ్రామం లోని ప్రధాన రహాదారి పక్కన చేయటంతో ఈ ప్రమాదం జరిగిందని ఏపీఎం తీరు పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు గ్రామదీపికలు తెలిపారు. ప్రమాదంలో గాయపడిన గ్రామ దీపికలను వివిధ రాజకీయ పార్టీల నాయకులు పరామర్శించారు.



## లక్ష్మీపురంలో మంత్రి సీతక్కకు ఘన స్వాగతం



**సారపాక, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లక్ష్మీ నపురంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాదం నాగిరెడ్డి నివాసానికి విచ్చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క)కు ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా కోయగూడెం సర్పంచ్ కుంజా కొండమ్మ మంత్రి సీతక్కను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పోతురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పిడుగు కొండలరావు, గాదె సతీష్ రెడ్డి, పిడుగు వంశీతో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## దంతవైద్య సేవలను వినియోగించుకోవాలి: ఎంఎల్ ఏ వెంకట్రావు

**చర్ల,మే28, ( ప్రభాతవార్త ):**
ఏజన్సీ ప్రజానికం పట్టణ ప్రాంతాలకు వెళ్లకుండా చర్లలో నేటి నుండి దంత వైద్య సదుపాయం అందుబాటులోకి రానున్నాయని ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని ఎంఎల్ ఏ వెంకట్రావు అన్నారు.గురువారం రఘు సినిమా హల్ రోడ్ లో నూతనంగా ప్రారంభించిన ధన్వంతరి దంతవైద్యశాలను ఆయన ప్రారంభించి ప్రసంగించారు.ఇప్పటికే ఈ ప్రాంతంలో ప్రభుత్వ వైద్యశాయం అన్నివిభాగాల్లో సరైన సమయానికి వైద్యం అందుతుందని అన్నారు.ఈ వైద్యసదుపాయాన్ని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు.ఈ వైద్యశాల ప్రారంభోత్సవం లో వైద్యాధికారి డా.గీతానంద్ పట్టణ ప్రముఖులు వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దుమ్ముగూడెం లో ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:**





ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 103 వ జయంతి వేడుకలను దుమ్ముగూడెం మండల టిడిపి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు మండల పరిధిలోని సీతానగరం లక్ష్మీ నగరం తదితర గ్రామాల్లో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షుడు కొమరం దామోదర్ రావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అని పేదలకు పలు సంక్షేమ పథకాలను పెట్టి పేదల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిన మహా నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టుకున్నారు ములకపాడు వద్ద దుమ్ముగూడెం పిహెచ్సిలో రోగులకు పండ్లు రొట్టెలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కెల్లా వేణుగోపాల్ కల్లేపల్లి సీతారాములు శివరామకృష్ణ నాగార్జున వీర్రాజు నాగేందర్ రెడ్డి నరసింహ, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జి లతో ర్యాలీ నిర్వహించిన దళిత సంఘాలు



**అశ్వాపురం,ప్రభాతవార్త, మే 28:**
అశ్వాపురం మండల కేంద్రంలో గత మూడు రోజుల క్రితం ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని అర్ధ రాత్రి పోలీస్ బలగాల నడుమ ఆర్ అండ్ బి శాఖ అధికారులు ఇష్టం వచ్చినట్లు విగ్రహాన్ని జేసీబీ తో లాక్కొని ఆర్ అండ్ బి కార్యాలయంలో ఎటువంటి సంరక్షణ లేకుండా పెట్టారని, దానికి నిరసనగా రోజు వారి కార్యక్రమంలో బాగంగా మూడవ రోజు దళిత సంఘాల ఆధ్వర్యంలో సంరక్షణ లేకుండా నిరక్ష్యంగా పెట్టిన విగ్రహం దగ్గర నుండి ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహం పెట్టిన ప్రధాన కూడలిలో నల్ల బ్యాడ్జిలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం దళిత సంఘాల నాయుకులు మాట్లాడుతూ.అంబేద్కర్ విగ్రహం ఎక్కడైతే తీశారో మళ్ళీ అదే స్థానంలో పెట్టే అంతవరకూ నిరంతరం ఉద్యమాలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇసంపల్లి కృష్ణ, గద్దల నాగేశ్వరరావు,చెట్టి సురేష్, గద్దల రామకృష్ణ,మద్దెల అన్నపూర్ణ,తోటమళ్ళ నిర్మల, మేకల భాస్కర్,రాజేష్, జూపెల్లి ధ్రువ కుమార్, మిరియాల బాలకృష్ణ,కాలవ విజయ రాజు,రవి, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌ల సంఘం ఆధ్వర్యంలో వితరణ


**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**
మండల పరిధిలోని మునిలమడుగు గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించి పూరిల్లు దగ్ధమై సర్వం కోల్పోయిన బాధిత కుటుంబానికి దుమ్ముగూడెం సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని గురువారం అందించారు ఈ సందర్భంగా పలువురు సర్పంచులు మాట్లాడుతూ ఇటీవల అగ్ని ప్రమాదాలు సంభవించి సర్వం కోల్పోయిన కుటుంబాలకు దుమ్ముగూడెం సర్పంచులు అండగా ఉన్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో సర్పంచులు మట్టా వెంకటేశ్వరరావు సరియం రాజమ్మ ఖాదర్ బాబు తుర్రం నవీన్ శ్యామల రవి తునికి జయరావు రవి పోడియం సుబ్బారావు పాయం వెంకటేశ్వర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## బక్రీద్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :**
దుమ్ముగూడెం మండలంలో బక్రీద్ పర్వదినాన్ని ముస్లింలు గురువారం ఘనంగా నిర్వహించారు మండల పరిధిలోని లక్ష్మీ నగరం సీతారాంపురం తదితర గ్రామాల్లో ఉన్న మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు పలువురు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులు ముస్లింలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.






## గిరిజన యువతకు ఉచిత ఉపాధి శిక్షణ

- యువతను తహసిల్దార్లు గుర్తించాలి
- ఐటీడీఏ పీవో బి. రాహుల్

**భద్రాచలం ప్రభాతవార్త :**



ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు ఐటీడీఏ ఆధ్వర్యంలోని వైటీసీలో వృత్తి నైపుణ్యాల శిక్షణ అందిస్తున్నందున సంబంధిత తాసిల్దారులు మీ పరిధిలోని గిరిజన నిరుద్యోగ యువతీ యువకులను గుర్తించి ఐటీడీఏ కార్యాలయంలోని భవితా సెల్లుకు సంప్రదించేలా తగు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో ఇల్లందు ఖమ్మం భద్రాచలం వై టి సి లలో మరియు అశ్వరావుపేట లోని గిరిజన భవనములో నిరుద్యోగ గిరిజన యువతి యువకులకు 15 రకాల కోర్సులలో వృత్తి నైపుణ్యాలలోదాదాపు మూడు నెలల పాటు ఉచిత భోజనం వసతితో శిక్షణ అందించి ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతున్నందున సంబంధిత, తహసిల్దార్లు మీ మండలం పరిధిలోని గ్రామాలలో ఉన్న గిరిజన యువతి యువకులను గుర్తించి భద్రాచలం ఐటీడీఏ లోని భవితా సెల్లు ఫోన్ నెంబర్ 6302608905, 906388994 సంప్రదించే విధంగా సహకరించాలని ఆయన కోరారు.

## భక్తి శ్రద్ధల నడుమ బక్రీద్ పండుగ వేడుకలు

**భద్రాచలం టౌన్,ప్రభాతవార్త :**



భద్రాచలం పట్టణంలోని ఏఎంసీ కాలనీ ఈద్గాలో వేలాది మంది ముస్లింలు బక్రీద్ పండుగ ప్రార్ధనలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ..త్యాగం ప్రేమ నేర్పించే పండుగని భారతదేశంలో అందరం కలిసిమెలిసిగా ఉండాలని ప్రపంచం మొత్తం యుద్ధాలు ఆగిపోయి ప్రశాంతంగా ఉండాలని, ముఖ్యంగా భద్రాచలం పుణ్యక్షేత్రంలో ఎప్పుడు లాగానే ప్రశాంతంగా ఉండాలని ప్రార్ధన చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో షఫీ అబ్దుల్లా,మునాఫ్ సరఫరాజ్,షేక్ అజీమ్,సలీం, అక్బర్,షంషేర్ ,బాబా జబ్బార్, లాలు, రఫీ,షరీఫ్,ముజమిల్,రహీం తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో జీలుగు విత్తనాలు

- వ్యవసాయ అధికారి లావణ్య

**చర్ల ,మే 28 (ప్రభాతవార్త):**
మండల రైతులకు 50% సబ్సిడీ పై పచ్చి రొట్ట విత్తనాలు అందుబాటులో ఉన్నాయని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి లావణ్య తెలిపారు. జీలుగు 30కేజీ బ్యాగ్ ధర 2452.50 పిల్లిపెసర 20కేజీ రూ.1995 లభిస్తుందని అన్నారు. సబ్సిడీపై విత్తనాలు పొందే రైతులు పట్టాదార్ పాసు పుస్తకం ఆధార్ కార్డుతో సొసైటీ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## రామకృష్ణాపురం గ్రామానికి ప్రత్యేక విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలి

**కామేపల్లి, మే 28 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామానికి ప్రత్యేక విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు,విద్యుత్ వినియోగదారులు



,రైతులు కోరారు.ఈ మేరకు సంబంధిత అధికారులకు గురువారం లిఖితపూర్వకంగా విన్నవించారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గ్రామానికి ప్రత్యేకంగా కొత్త ట్రాన్స్ ఫార్మర్ మంజూరు చేసి,సరైన విద్యుత్ సరఫరా కల్పించా లని తద్వారా ఇబ్బందులను తొలగించాలని గ్రామానికి చెం దిన దీవెల రామకృష్ణ,అమిరి నేని అనిల్ కోరారు. కాగా ఈ విషయమై కొత్త లింగాల ఏఈ ఎన్.శ్రీనివాసు లు ను ప్రభాతవార్త వివరణ కోరగా రామకృష్ణాపురం గ్రామానికి నూతన ట్రాన్స్ ఫార్మర్ మంజూరు అయిందని తెలిపారు.కొద్ది రోజుల్లో అట్టి ట్రాన్స్ ఫార్మర్ ను గ్రామంలో అమర్చి గ్రామస్తులు, విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సేవలు అందించడం జరుగుతుందన్నారు.తమ కృషికి గ్రామస్తులు,విద్యుత్ వినియోగదారులు సహకరిం చాలని కోరారు.

## సర్పంచ్ పాలకవర్గం చొరవతో నీటి సమస్య పరిష్కారం

**కారేపల్లి మే 28 ప్రభాతవార్త**



ఎన్నో సంవత్సరాలుగా నీటి సమస్యను ఎదుర్కొంటున్న మాదారం గ్రామపంచాయతీ గోవిందు తండా గ్రామ ప్రజల ఇబ్బందులను గుర్తించి సర్పంచి ఉమా నరేష్ పాలకవర్గం సహకారంతో గురువారం పరిష్కరించ గలిగారు. డోలమైట్ మైన్స్ వద్ద నుండి గతంలో ఏర్పాటు చేసిన పైప్ లైన్ కు సంబంధించి మరమ్మతులు జరగకపోవడంతో నీటి సరఫరాకు తీవ్ర అంతరాయం కలిగింది. గురువారం ఉదయం 8 గంటల నుండి 20 మందికి పైగా సిబ్బంది శ్రమించి ఎంగేజ్ వెల్డింగ్ మిషన్ల ద్వారా పైప్ లైన్ మరమ్మతులు పూర్తి చేయడంతో కొంతమేర సమస్య పరిష్కరించ గలిగారు. ఈ సమస్య పరిష్కారానికి సహకరించిన డోలమైట్ మైన్స్ యాజమాన్యానికి మాదారం గ్రామానికి చెందిన కిలారి వెంకటేశ్వర్లుకు సర్పంచ్ పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపారు.

## కామేపల్లి లో భక్తి శ్రద్ధలతో బక్రీద్

**కామేపల్లి, మే 28 ప్రభాతవార్త:**

బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు గురువారం ఘనంగా జరుపుకున్నారు.మండల కేంద్రమైన కామేపల్లి తో పాటు మండల పరిధిలోని ముచ్చర్ల, జాస్తిపల్లి, మద్దులపల్లి, సాతానిగూడెం, పండితా పురం, గోవింద్రాల బంజర, పాత లింగాల, ఊటుకూరు తదితర గ్రామాల్లో బక్రీద్ పండుగను అత్యంత భక్తి శ్రద్ధలతో సాంప్రదాయబద్ధంగా ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఫజర్ నమాజ్ ను మసీదుల్లో, పండుగ నమాజ్ ను ఈద్గాల్లో జ రుపుకున్నారు.మత గురువులు పండుగ విశిష్టతను వివరించారు.అనంతరం ఒక రికి మరొకరు పండుగ శుభాకాంక్షలు తెలు పుకున్నారు.ఈ వేడుకల్లో మండల పరిధిలోని ముస్లిం సోదరులు,చిన్నారులు పా ల్గొన్నారు.



## కందుకూరులో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**సత్తుపల్లి మే 28 ప్రభాతవార్త:**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు పరిపాలనలో సమూల మార్పులు తీసుకొచ్చిన మహనీయుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీ రామారావు అని తెలుగుదేశం నాయకులు కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు 103 వ జయంతి వేడుకలు ఏం సూర్ మండలం కందుకూరు గ్రామంలో దేశం నాయకులు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా తెలుగుదేశం గ్రామ శాఖ నాయకులు మందపాటి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాని రహదారి పక్కన ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి దేశం పార్టీ అనుబంధ తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు భాస్కరరావు, తెలుగు మహిళ అధ్యక్షురాలు బొంతు విజయలక్షి ్ర, ఆ పార్టీ నాయకులు ఎస్కే బోలే తదితరులు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలుగుదేశం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశం నాయకులు ప్రజలకు స్వీట్స్ పులిహార ప్యాకెట్లు పంపిణీ చేశారు.

## బాల్క సుమన్ పై కాంగ్రెస్ నేతలు పోలీసులకు ఫిర్యాదు...

**సత్తుపల్లి మే 28 ప్రభాతవార్త:**



భవనాలు కూల్చండి, ఆఫీసులు కూల్చండి, రైల్వే పట్టాలు కోసేయండి అని ప్రజలను రెచ్చగొడుతూ ప్రజల, ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేయాలని రెచ్చగొట్టే వ్యాఖ్యలుచేస్తూవిధ్వంసాలను జరిగేలా కీచక వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ నాయకుడు బాల్కా సుమన్ పై సత్తుపల్లి పోలీస్ స్టేషన్లో గురువారం కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు. సత్తుపల్లి నియోజకవర్గంశాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాలు మేరకు సీఐ తుమ్మలపల్లి శ్రీహరికి బిఆర్ఎస్ నేత బాల్క సుమన్ పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహా రావు, పింగళి శామ్యూల్ , కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## విద్యార్థుల కు టీషర్ట్స్ ఇచ్చిన సింగరేణి జిఎం...

**సత్తుపల్లి మే 28 ప్రభాతవార్త:**

సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలో పివిఎన్ఆర్ సెంచరీ కాలనీ సత్తుపల్లి ఏరియాలో వేసవి శిక్షణ శిబిరం గురువారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్, చింతల శ్రీనివాస్ హాజరై విద్యార్థులకు టి షర్ట్స్ అందజేయడమైనది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లలందరూ హాకీ క్రీడా శిక్షణ నైపుణ్యాన్ని ఉపయోగించుకొని మంచి క్రీడాకారులుగా తయారు కావాలని జిఎం శ్రీనివాస్ కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్.ఓ టు.జి.ఎం బోల్లం శ్రీనివాస్ , ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ పి సూర్య ప్రకాష్, ఐఎన్టీయూసీ యూనియన్ ప్రతినిధులు జి మురళి వెల్ఫేర్ ఆఫీసర్ కె శ్రీనివాస్ , కోచ్ బి రాజ్ కుమార్ శిక్షణ పొందిన 28 విద్యార్థులు పాల్గొన్నారు.



## ఉపరితల జనరల్ అసిస్టెంట్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి

**- మణుగూరు ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 28:**



సంస్థ ప్రగతి, యువ కార్మికుల పిల్లల ఉజ్వల భవిష్యత్తు దృష్ట్యా ఉపరితల జనరల్ అసిస్టెంట్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన మణుగూరు ఏరియా . పీవీ కాలనీ జయశంకర్ సార్ భవన్ టిబిజికెయస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ సంస్థ ప్రగతి, కార్మిక సంక్షేమం, యువ కార్మికుల చిన్నారుల ఉజ్వల భవిష్యత్తు దృష్ట్యా యాజమాన్యం ఆలస్యం చేయకుండా నిర్ణయం ప్రకటించాలని కోరారు.ఏప్రిల్ నెలలో యాజమాన్యం సర్క్యులర్ విడుదల చేసి దరఖాస్తులు స్వీకరించినప్పటికీ నేటి వరకు ఖాళీల భర్తీపై ఎలాంటి ప్రకటన విడుదల చేయకపోవడం కార్మికుల్లో తీవ్ర ఆందోళనకు కారణమైందన్నారు. ఖాళీలు భర్తీ కాకపోవడం వల్ల ప్రస్తుతం విధుల్లో ఉన్న కార్మికులపై పని భారం రెట్టింపు అవుతోందని, దీంతో మానసిక ఒత్తిడి పెరిగి ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలపై ప్రతికూల ప్రభావం పడే పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. సంస్థ లక్ష్యాలు సాధించాలంటే ముందుగా కార్మికులపై ఉన్న భారాన్ని తగ్గించి అవసరమైన ఖాళీలను భర్తీ చేయాల్సి న అవసరం ఉందన్నారు.మణుగూరు ఏరియాలోని ఉపరితల గనుల విభాగాల్లో జనరల్ అసిస్టెంట్ పోస్టుల భర్తీ కోసం టిబిజికెఎస్ ఆధ్వర్యంలో పలుమార్లు యాజమాన్యాన్ని కోరినట్లు తెలిపారు. యాజమాన్యం కొన్ని నిబంధనలు విధించి కంపెనీ వ్యాప్తంగా అర్హులైన జనరల్ అసిస్టెంట్ కార్మికులకు అవకాశం కల్పించినప్పటికీ తుది నిర్ణయం ఆలస్యం కావడం వల్ల కార్మికులు అనిశ్చితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.దరఖాస్తు చేసుకున్న వారిలో అధిక శాతం యువ కార్మికులే ఉన్నారని, వారిలో చాలామంది తమ పిల్లల చదువులు, కుటుంబ భవిష్యత్తు కోసం ఆశగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. మరికొద్ది రోజుల్లో పాఠశాలలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో పిల్లల అడ్మిషన్లు, విద్యా ప్రణాళికలు యాజమాన్యం ప్రకటించే నిర్ణయంపైనే ఆధారపడి ఉన్నాయని పేర్కొన్నారు. కార్మిక కుటుంబాల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ అంశాన్ని యాజమాన్యం మానవీయ కోణంలో పరిశీలించాలని కోరారు.మణుగూరు ఏరియా కొండాపురం భూగర్భ గనికి చెందిన కొద్ది మంది మాత్రమే అర్హులుగా ఉండగా, ఇతర ఏరియాల నుంచి సుమారు 100 మందికి పైగా జనరల్ అసిస్టెంట్ కార్మికులు మణుగూరు ఏరియాకు రావడానికి అర్హులుగా ఉన్నాయని తెలిపారు .. ఈ కసమావేశంలో నాయకులు బంగారి పవన్ కుమార్, మునిగేల నాగేశ్వర రావు, సుద్దాల సంపత్ కుమార్, మస్తాన్, పి కె నాగరాజు, జంగం రాజ్ కుమార్, బోద్దుల. ప్రవీణ్ కుమార్ కమటం పరమేష్ కుమార్ దిశెట్టి రమేశ్,. గూగులోత్ రమేష్ నాయక్, పడ్డం శ్రీనివాస్, వర్క్ షాప్ రెడ్డి, వినయ్ కుమార్, కోన వెంకటేష్ చిరుత వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## భరోసా ఆధ్వర్యంలో గొడుగులు పంపిణీ

**మణుగూరు, ప్రభాతవార్త, మే 28:**



మణుగూరు మండలం ముత్యాలమ్మ నగర్ గ్రామంలో భరోసా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఫ్రంట్‌లైన్ వర్కర్లకు ఉచితంగా గొడుగులు పంపిణీ చేసి, ఎస్ఐఆర్ (సర్) మ్యాపింగ్ కోసం భరోసా హెల్పింగ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు గురువారం తెలిపారు.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కొమరం జంపేశ్వరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భరోసా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మహమ్మద్ అమీనుద్దీన్ లీల ఉప సర్పంచ్ శీను నాయక్, అబ్దుల్ గఫూర్, పంచాయతీ సిబ్బంది, బీఎల్ఓలు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# పంట వ్యర్థాలు కాల్చితే కఠిన చర్యలు.. రూ.25 వేల వరకు జరిమానా..

- రైతులు పంట అవశేషాలను భూమిలోనే కలియదున్నాలి..
- ములకలపల్లి మండల వ్యవసాయ అధికారి బి. అరుణ్ బాబు హెచ్చరిక



**ములకలపల్లి, మే 28 ప్రభాతవార్త :**
వానకాలం సాగుకు భూములను సిద్ధం చేసే క్రమంలో రైతులు వరి కొయ్యలు, మొక్కజొన్న చొప్పలను తగలబెట్టవద్దని ములకలపల్లి మండల వ్యవసాయ అధికారి బి. అరుణ్ బాబు హెచ్చరించారు. పంట వ్యర్థాలను కాల్చడం చట్టరీత్యా నేరమని, నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు. పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖ జారీ చేసిన జీవో నెంబర్-27ను మండలంలో కఠినంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంట అవశేషాలను కాల్చడం వల్ల భూమిలోని మిత్ర పురుగులు, సూక్ష్మజీవులు నశించి భూసారం దెబ్బతింటుందని అన్నారు. మంటల వల్ల వెలువడే పొగతో వాయు కాలుష్యం పెరిగి ప్రజలు శ్వాసకోస సంబంధిత వ్యాధులకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో మంటలు వేగంగా వ్యాపించి ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించే అవకాశముందని హెచ్చరించారు. ఇటీవల భూపాలపల్లి జిల్లాలో పంట వ్యర్థాలు కాల్చే క్రమంలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు రైతులు మృతి చెందిన ఘటనను గుర్తు చేస్తూ రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం సాధారణ చెత్త లేదా తక్కువ మొత్తంలో వ్యర్థాలను కాల్చితే రూ.5 వేల జరిమానా, భారీ స్థాయిలో పంట అవశేషాలను తగలబెడితే రూ.25 వేల వరకు పెనాల్టీ విధిస్తామని తెలిపారు.రైతులు వరి కొయ్యలు, చొప్పలను రొటవేటర్‌తో భూమిలోనే కలియదున్నాలని సూచించారు. ఇలా చేయడం వల్ల అవి సేంద్రీయ ఎరువుగా మారి భూసారం పెరగడంతో పాటు రసాయన ఎరువుల ఖర్చు కూడా తగ్గుతుందని ఆయన వివరించారు.




# భక్తి, త్యాగం, సోదరభావానికి ప్రతీకగా బక్రీద్ వేడుకలు

**ములకలపల్లి, మే 28 ప్రభాతవార్త :**



ములకలపల్లి మండల వ్యాప్తంగా పవిత్ర ఈదుల్ ఉల్ అజ్హా (బక్రీద్) వేడుకలు గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటు జగన్నాథపురం పరిధిలోని ఈద్గాలలో ముస్లిం సోదరులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక సామూహిక నమాజులు నిర్వహించారు. ప్రపంచ శాంతి, మానవాళి సంక్షేమం కోసం అల్లాహ్‌ను ప్రార్థించారు. నమాజ్ అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ "ఈద్ ముబారక్" అంటూ పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. త్యాగానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు పేదలకు ఆహార పదార్థాలు పంపిణీ చేసి దానధర్మాలు నిర్వహించారు. జగన్నాథపురంలో జరిగిన వేడుకల్లో ప్రముఖ రచయిత ఎండి ఉస్మాన్ ఖాన్ పాల్గొని మాట్లాడుతూ.. బక్రీద్ పండుగ త్యాగం, మానవత్వం, సోదరభావానికి నిలువెత్తు ప్రతీక అని అన్నారు. సమాజంలో ప్రేమ, పరస్పర గౌరవాన్ని పెంపొందించే సందేశాన్ని ఈ పండుగ అందిస్తుందని పేర్కొన్నారు. మతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి పండుగను జరుపుకోవడం భారతీయ సంస్కృతికి నిదర్శనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం పెద్దలు, యువకులు, ప్రజాప్రతినిధులు మరియు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్ని రంగాల్లో రాణిస్తున్నారు...

- యాదవ్ జర్నలిస్టులు సేవలో ముందుండాలి




**కొత్తగూడెం టౌన్, మే 28 ప్రభాతవార్త:**
యాదవులు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలంగాణ యాదవ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శెట్టి హరికృష్ణ అన్నారు. గురువారం కొత్తగూడెం జిల్లా కేంద్రంలో యుటిఎఫ్ భవన్లో టిఎజెఏ జిల్లా విస్తృత స్థాయి సమావేశం జిల్లా సెక్రెటరీ వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు సేవా కార్యక్రమాల్లో ముందుండాలని ఒకరికి సాయం చేయడంలోనే ఆత్మసంతృప్తి మిగులుతుందని అన్నారు. జర్నలిస్టులతో పాటు ఉద్యోగులు వ్యాపారులు రాజకీయ నాయకులు ప్రజా ప్రతినిధులు కూడా మన సభ్యులు వున్నారని వారందరినీ ఒకే తాటిపైకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా కాకుండా దేశవ్యాప్తంగా కూడా మన యాదవ కులస్తులు అన్ని రంగాల్లో పై స్థాయి లోనే ఉన్నారని అన్నారు... ఎవరు ఎక్కడ ఉన్నా అక్కడ మన కులస్తులను కలుపుకొని చిన్నచిన్న సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఐక్యతను చాటుకోవాలని అన్నారు. ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఆశ పడకూడదని మనకు మనమే బలం పెంచుకొని మనమే ఇతరులకు సాయం చేసే విధంగా ఉండాలని అన్నారు. టి యు డబ్ల్యూ జే ఐ జేయు జిల్లా జనరల్ సెక్రెటరీగా మన యాదవ సంఘం ముద్దుబిడ్డ జునుమాల రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా అనంతరం సన్మానం చేసుకోవడం చాలా ఆనందదాయకంగా ఉందని అన్నారు. టి వై జె ఏ జిల్లా అధ్యక్షుడు మారుతి శ్రీనివాస్ యాదవ్. రాష్ట్ర కమిటీ సభ్యులు డి వెంకటేశ్వర్లు మల్లెబోయిన నాగేశ్వరరావు. జిల్లా జిల్లా కోశాధికారి ప్రసాద్. గౌరవ అధ్యక్షులు రమేష్.తూము సత్యం, చంద్రకాని వినీల్ బోల్లు రామకృష్ణ రాజేందర్ కడారి నగేష్ ఎన్ టీవీ ప్రసాద్ చేతుల వాసు సింగం శ్రీధర్ ఆదాబ్ శ్రీనివాస్ ఏబీఎన్ రాజేష్. సీతయ్యే. నరేష్.. యాదవ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పాల్వంచ మండలంలో కొనుగోలు కేంద్రాల పరిశీలన

**పాల్వంచ,మే 28, ప్రభాతవార్త:**
పాల్వంచ మండలంలోని ఉల్వనూరు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ అధికారి పి.ఎస్. శంకర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రం నుండి ఇప్పటివరకు 1248 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను గోడౌన్‌కు తరలించినట్లు తెలిపారు. ప్రస్తుతం కేంద్రంలో మరో 100 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న నిల్వ ఉండగా, వాటిని కూడా రెండు మూడు రోజుల్లో గోడౌన్‌కు తరలించనున్నట్లు వెల్లడించారు. అదే రోజు సోమలగూడెం, కారేగట్టు ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ఆయన పరిశీలించారు. కారేగట్టు కేంద్రంలో రెండు లారీలకు సరిపడా ధాన్యం సిద్ధంగా ఉండగా, సోమలగూడెం కేంద్రంలో మూడు లారీలకు సరిపడా ధాన్యం నిల్వ ఉన్నట్లు తెలిపారు. ఈ ధాన్యాన్ని కూడా రెండు మూడు రోజుల్లో తరలించి కేంద్రాల కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే మండలంలోని 7 కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లు పూర్తయ్యాయని, మొత్తం 17,100 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు వ్యవసాయ అధికారి పి.ఎస్. శంకర్ తెలిపారు.

# జగన్నాథపురంలో ఘనంగా బక్రీద్ వేడుకలు..

- ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ కుంజా వినోద్



**ములకలపల్లి , మే 28 ప్రభాతవార్త :**
త్యాగానికి, అచంచలమైన దైవభక్తికి మరియు దానధర్మాలకు ప్రతీకగా ప్రపంచవ్యాప్తంగా ముస్లిం సోదరులు జరుపుకునే పవిత్ర పండుగ బక్రీద్ (ఈద్ ఉల్ అదా) అని జగన్నాథపురం సర్పంచ్ కుంజా వినోద్ అన్నారు. గురువారం జగన్నాథపురం ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుంజా వినోద్ గారు అక్కడికి చేరుకుని, ముస్లిం సోదరులందరికీ ఆలింగనం చేసుకుని బక్రీద్ పండుగ శుభాకాంక్షలు (ఈద్ ముబారక్) తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అల్లాపై ప్రవక్త ఇబ్రహీం చూపిన అచంచలమైన విశ్వాసానికి, అంకితభావానికి బక్రీద్ పండుగ నిదర్శనమని పేర్కొన్నారు. త్యాగంతో పాటు భక్తికి, దానధర్మాలకు గుర్తు అయిన బక్రీద్ పర్వదినం ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. సమాజంలో ఉన్న పేదరికం, అసమానతలను తొలగించి అందరినీ సమానంగా ఆదరించడమే నిజమైన బక్రీద్ పండుగ యొక్క అంతరార్థమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు సోయం బోడప్ప, మీడియం నారాయణ, రామాచారి, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జానీ, కూరం రామకృష్ణ, ముస్లిం మత పెద్దలు ఎండి ఉస్మాన్ ఖాన్‌తో పాటు స్థానిక ముస్లింలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో మలుపులు తిప్పిన నేత ఎన్టీఆర్

- ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు
- ఎన్టీఆర్ విగ్రహానికి పూలు మాలలు వేసిన కోనేరు సోదరులు
- భారత రాజకీయాల్లో ఎన్టీఆర్ సేవలు మరువలేనివి



**కొత్తగూడెం, మే 28 ప్రభాతవార్త:**
స్వర్గీయ నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలను కొత్తగూడెం పట్టణంలో రాజకీయ పార్టీలకు అతీతంగా ఘనంగా నిర్వహించారు. గురువారం మాజీ మంత్రి స్వర్గీయ కోనేరు నాగేశ్వరావు తనయులు కోనేరు పూర్ణచంద్రరావు, కోనేరు సత్యనారాయణ ( చిన్ని) ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్టీఆర్ సెంటర్, రామా టాకీస్ ఏరియా, పాత కొత్తగూడెం, పోస్ట్ ఆఫీస్ సెంటర్లలో గల స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు రాజకీయాలు అనేక మార్పులు తీసుకురావడమే కాకుండా ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఉందన్నారు. తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసం ఎంతగానో కృషి చేసిన మహానాయకుడన్నారు. దేశవ్యాప్తంగా పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రస్తుతం అమలు అవుతున్న సంక్షేమ పథకాలు కేవలం అన్న ఎన్టీఆర్ సూచించడమే కాకుండా అమలు చేసిన విధంగా జరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరికి తినేందుకు "తిండి", తలదాచుకునేందుకు "గూడు", కట్టుకునేందుకు" గుడ్డ" అనే నినాదంతో రాజకీయాలలో సంచలనాలు సృష్టించడం జరిగింది అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సమయంలో ప్రతి ఒక్కరిలో మాఅన్న స్వర్గీయ ఎన్టీఆర్ అంటూ నినాదాలు చేస్తూ కేరింతలు కొట్టిన సంఘటనలు నేటికీ మరువలేని పరిస్థితి ఉందన్నారు. తెలుగుదేశం ఆవిర్భవించిన తొమ్మిది నెలలకే వచ్చిన




సాధారణ ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన ఘనత ఆయనకే దక్కింది అన్నారు. 1983లో జరిగిన ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గ నుండి మా తండ్రి స్వర్గీయ కోనేరు నాగేశ్వరరావు ఘన విజయం సాధించి సంచలనం సృష్టించారన్నారు. స్వర్గీయ ఎన్టీ రామారావు103వ జయంతిని పురస్కరించుకొని కోనేరు సత్యనారాయణ ఆధ్వర్యంలో పులిహోర, స్వీట్లు, మజ్జిగ వితరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం కోనేరు పూర్ణ చందర్రావు, కార్పొరేటర్లు రావి రాంబాబు, హరి హరన్ యాదవ్, భవిత కోనేరు అనుచరులు కోనేరు నాగేశ్వరరావు, సిపిఐ నాయకుడు దుర్గరాశి వెంకన్న, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, అన్నే శ్రీనివాసరావు, మధుసూదనరావు (చిన్ని), కోటయ్య, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రుపాలెంలో జాతరలా అభివృద్ధి పనులు




## కోట్లాది రూపాయల పనులకు శ్రీకారం చుట్టిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**ఎర్రుపాలెం , మే 28 , ప్రభాతవార్త.**

మధిర నియోజకవర్గాన్ని రాష్ట్ర స్థాయిలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అభివృద్ధి పనుల పరంపరను కొనసాగిస్తున్నారు. గురువారం ఎర్రుపాలెం మండలంలో విస్తృతంగా పర్యటించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క రహదారులు, విద్యుత్ సబ్‌స్టేషన్లు, ఆలయ పునర్నిర్మాణ పనులకు వరుస శంకుస్థాపనలు చేశారు.సుమారు 110 కోట్ల రూపాయలకు పైగా అంచనా వ్యయంతో చేపట్టనున్న ఈ పనులతో మండల రూపురేఖలు మారనున్నాయి. ప్రధాన రహదారులతో పాటు మారుమూల గ్రామాల అనుసంధానానికి ప్రాధాన్యతనిస్తూ డిప్యూటీ సీఎం పలు బీటీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు: తక్కెళ్లపాడు ఎర్రుపాలెం: మధిర మీదుగా రూ. 4.50 కోట్లతో బీటీ రోడ్డు పనులు. ఇనగాలి నుంచి సైదిల్లిపురం వరకు రూ. 6.75 కోట్లు,ఇనగాలి నుంచి సిద్దినేనిగూడెం వరకు రూ. 3.75 కోట్లతో రహదారుల నిర్మాణం. ములుగుమాడు రోడ్లు: ములుగుమాడు నుంచి నాగవరప్పాడు వరకు (రూ. 3.75 కోట్లు), ములుగుమాడు ను చి సైదుల్లిపురం వరకు (రూ. 3.75 కోట్లు) బీటీ రహదారుల నిర్మాణం. గోసవీడు (రామన్నపాలెం): రామకృష్ణాపురం వరకు (రూ. 2.80 కోట్లు), గోసవీడు (రామన్నపాలెం) నుంచి కట్లేరు నది వరకు (రూ. 2 కోట్లు) బీటీ రోడ్లకు శంకుస్థాపన. ఎస్సీ కాలనీల్లో మౌలిక వసతులు: మండలంలోని పలు గ్రామాలలోని ఎస్సీ కాలనీల్లో అంతర్గత సీసీ రోడ్ల కోసం ఉప ముఖ్యమంత్రి భారీగా నిధులు కేటాయించారు: తక్కెళ్లపాడు: రూ. 69 లక్షలు. ములుగుమాడు: రూ. 63 లక్షలు. గోసవీడు: రూ. 35 లక్షలు.ఇనగాలి: రూ. 31 లక్షలు. వెలుగుల బాటలో సబ్‌స్టేషన్లు: మండలంలో విద్యుత్ సరఫరాను మెరుగుపరిచేందుకు రెండు భారీ సబ్‌స్టేషన్లకు భట్టి విక్రమార్క పునాది వేశారు: పెద్దగోపవరం: రూ. 94.54 కోట్ల అంచనాతో 132/33 కేవీ సబ్‌స్టేషన్. జమలాపురం: రూ. 1.92 కోట్లతో 33/11 కేవీ సబ్‌స్టేషన్. ఈ సబ్‌స్టేషన్ల ఏర్పాటుతో స్థానిక రైతులకు, గృహ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆధ్యాత్మికం.. అభివృద్ధి: ములుగుమాడు గ్రామంలోని శ్రీ రామాలయ ప్రాంగణంలో రూ. 90 లక్షల అంచనాలతో చేపట్టనున్న భక్తాంజనేయ స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు డిప్యూటీ సీఎం శంకుస్థాపన చేశారు.ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ, నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి అత్యుత్తమ మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి అన్నారు. నిధుల కొరత లేకుండా పనులు వేగంగా పూర్తి చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ, డిసిసి వైస్ ప్రెసిడెంట్ వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, ములుగుమాడు సర్పంచ గంటా తిరుపతమ్మ , గంటశ్రీనివాసరావు ముక్కర రామకృష్ణారెడ్డి అనుములు కృష్ణారావు బొగ్గులు గోవర్ధన్ రెడ్డి స్థానిక నాయకులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# త్యాగానికి,భక్తికి ప్రతీకగా నిలిచేదే బక్రీద్

## ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు.

**మధిర మే27 ప్రభాతవార్త**



త్యాగానికి,భక్తికి ప్రతీకగా నిలిచేదే బక్రీద్ పండుగ అని ముస్లిం పెద్దలు తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోలానా షేక్ ముజాహిద్ అన్నారు.ఈద్ ఉల్ అజాఖి (బక్రీద్) పండుగను పురస్కరించుకొని మధిరలో ముస్లిం సోదరులు ఎంతో భక్తిశ్రద్ధలతో,ఘనంగా జరుపుకున్నారు.ప్రవక్త ఇబ్రహీం చేసిన గొప్ప త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ పండుగ రోజున ప్రత్యేక ప్రార్థనలు,ఖుర్బానీలు సమర్పించారు.ఇక మధిర ఈద్గాలో గురువారం ఉదయం ఈద్ నమాజును నిర్వహించారు.పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొని సమాజ శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.పండుగ సందర్భంగా ఈద్గాలో ముస్లిం మత పెద్దలు ఆధ్యాత్మిక గురువులు మోలానా షేక్ ముజాహిద్ మాట్లాడుతూ.. బక్రీద్ అనేది త్యాగానికి, సమాజ ఐక్యతకు ప్రతీక అన్నారు.మానవత్వాన్ని, సహాయసహకారాన్ని నేర్పే పండుగ అని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరు రాగద్వేశాలు వీడనాడి సామరస్యా భావాలతో కలిసి మెలిసి జీవించటంతో సమాజంలో శాంతిని ఏర్పడుతుందని అన్నారు.

# నందమూరి కి భారతరత్న ప్రకటించాలి

## స్వర్గీయ ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో నాయకులు

**మధిర మే 27 ప్రభాతవార్త**

సినీ నటన జీవితంలో విభిన్న పాత్రలను పోషించి మెప్పించడమే గాక ప్రజల మద్దతుతో ముఖ్యమంత్రిగా సంక్షేమ పథకాల అమలు చేసిన స్వర్గీయ ఎన్టీ రామారావు కు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించాలని నాయకులు కోరారు. గురువారం ఆయన జయంతి వేడుకలను మధిర నియోజకవర్గ కేంద్రంలో తెలుగుదేశం పట్టణ కమిటీ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు ప్రజల ఖ్యాతిని ప్రపంచంలో తెలిసేలా చేసిన ఘనత ఎన్టీఆర్ది అన్నారు. రెండు రూపాయల కిలో బియ్యం తో పాటు పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన కృషి అనిర్వచనీయమైనదన్నారు. ఆయన నటన జీవితంలో ప్రజా జీవితంలో చేసిన నిర్వహించిన కృషికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆయనకు భారతరత్న ప్రకటించి గౌరవించాలని డిమాండ్ చేశారు. పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పులిహోర,మజ్జిగ పంపిణీ చేశారు.జిల్లా నాయకురాలు కోనేరు రాణి ఆర్థిక సహాయం తో జిలుగుమాడులో ఉన్న నిస్సి హారిణి ఆశ్రమం లో వికలాంగులకు,వృద్ధులకు చీరెలు పంపిణీ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు.అలాగే రాష్ట్రకమిటీ బాధ్యులు చేకూరి శేఖర్ బాబు ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నాయకులు నివాళులర్పించారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాలలో వేమూరి సునీల్ గడ్డం రమేష్, చెరుకూరి కృష్ణారావు, మార్నిడిపుల్లారావు, ములకపల్లి వినయ్ కుమార్,చట్టు వెంకటేశ్వర్లు ,మేడిపల్లి రాణి , చావా శివాజీ ,గద్దల ప్రకాశరావు ,మాదాల నరసింహారావు, మన్నేపల్లి రత్నకుమారి,జమ్ముల కోటేశ్వరావు,గడ్డం మల్లికార్జున ,పాశం రామనాథం,వీరవల్లి కోటేశ్వరావు,వాసిరెడ్డి ఈశ్వరావు, పోతినేని కోటేశ్వరావు,నాగులవంచ శ్రీనివాసరావు,వేల్పుల కొండ,రావూరి రంగయ్య,వినుకొండ కృష్ణమూర్తి, గూడెల్లి నాగయ్య,కేశవపట్నం రామయ్య,తిరుపతి కృష్ణమూర్తి,చెన్నం స్వామి,బోనాల ప్రసాద్, మణిగ స్వామి, చింతల కొండలరావు తదితరులు పాల్గొన్నారు



# ప్రమాదమని తెలిసినా అదే నిర్లక్ష్యం..!

**ముదిగొండ ప్రభాతవార్త మే 28:**



మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామంలో జరిగిన భారీ అగ్నిప్రమాదం తీవ్ర కలకలం రేపింది. వ్యవసాయ భూముల్లోని వ్యర్థాలకు నిప్పు పెట్టవద్దని అధికారులు పదేపదే హెచ్చరిస్తున్నప్పటికీ, నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో సుమారు రూ.41 లక్షలకు పైగా ఆస్తి నష్టం సంభవించినట్లు సమాచారం.గ్రామానికి చెందిన ఓ రైతు తన మొక్కజొన్న కొయ్యలకు నిప్పు పెట్టగా, గాలుల ప్రభావంతో మంటలు ఒక్కసారిగా అదుపుతప్పి పక్కనే ఉన్న ఆస్తులకు వ్యాపించాయి. దీంతో కోరట్ల శివకు చెందిన ఆటోమొబైల్ పంచర్ షాపులో నిల్వ ఉంచిన సుమారు రూ.40 లక్షల విలువైన పాత, కొత్త టైర్లు, ట్యూబులు, రీబటన్ టైర్లు, డిస్కులు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి.అదేవిధంగా వడ్డేపూడి ఎల్లయ్యకు చెందిన 500 వరి గడ్డి కట్టలు దగ్ధమై సుమారు రూ.50 వేల నష్టం వాటిల్లింది. యలగందుల సాయిబాబాకు చెందిన పొలంలోని టేకు చెట్లు, వ్యవసాయ మోటారు వైర్లు కాలిపోవడంతో మరో రూ.30 వేల మేర నష్టం సంభవించినట్లు తెలిసింది.సమాచారం అందుకున్న ఖమ్మం అగ్నిమాపక దళం కేవలం 20 నిమిషాల్లో ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చింది. అగ్ని పక్కనే ఉన్న ఇళ్లకు, ఇతర వరి గడ్డి వాములకు వ్యాపించకుండా అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది.ఈ అగ్నిమాపక చర్యల్లో ఖమ్మం స్టేషన్ ఫైర్ ఆఫీసర్ బి. కోదండ రామిరెడ్డి, లీడింగ్ ఫైర్ ఫైటర్ పి. కిరణ్ కుమార్, ఫైర్ ఫైటర్ అండ్ టెక్నికల్ వి. రాంబాబు, ఫైర్ ఫైటర్లు పి. భాస్కర్, జి. అశోక్ తదితరులు పాల్గొన్నారు.ఈ ఘటనపై బాధితులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసిన పోలీసులు ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు ముమ్మరం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే దిశగా విచారణ కొనసాగుతున్నట్లు సమాచారం.వ్యవసాయ భూముల్లో వ్యర్థాలను దహనం చేసే సమయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని, బహిరంగ ప్రదేశాల్లో మంటలు పెట్టడం వల్ల ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించే ప్రమాదం ఉందని అధికారులు మరోసారి హెచ్చరిస్తున్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకుడు కాలం వీరభద్రరావు మృతి

**మధిర మే 28 ప్రభాతవార్త**



రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, టివిఎం పాఠశాల పూర్వ విద్యార్థి సంఘం నాయకులు కాలం వీరభద్రరావు (90) గురువారం వేకువ జామున మధిరలోని ఆయనస్వగృహంలో కన్నుమూశారు. ఆయన మృతి పట్ల రిటైర్డ్ ఉద్యోగులు, స్నేహితులు, స్థానిక ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.సేవా భావంతో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేసిన వీరభద్రరావు అందరికీ ఆదర్శంగా నిలిచారని పలువురు గుర్తు చేసుకున్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

# పంట వ్యర్థలకు నిప్పు..

## జామాయిల్ తోట దగ్ధం..!

**బయ్యారం,ప్రభాతవార్త, మే 28.** బయ్యారం మండలం జగ్గుతండా పంచాయతీ పరిధిలో కోనేరు నారాయణ రావుకు చెందిన సుమారు 5 ఎకరాలు జామాయిల్ తోట దగ్ధం అయినట్లు స్థానికులు తెలిపారు..వివరాల్లోకి వెళితే గురువారం మధ్యాహ్నం సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు జామాయిల్ తోట సమీపంలో పంట వ్యర్థలకు నిప్పు పెట్టడంతో జామాయిల్ తోటకు మంటలు అంటుకున్నట్లు స్థానికులు అటవీ శాఖ,అగ్నిమాపాక శాఖ అధికారులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న ఫారెస్ట్ బిట్ ఆఫీసర్ శంకర్ హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని స్థానికులు కేస సాయి,కేస బిక్షంతో కలిసి మంటలు అర్పే విదంగా ప్రయత్నం చేశారు.అదే సమయంలో ఫైర్ సిబ్బంది సంఘటన జరిగిన ప్రాంతానికి చేరుకొని మంటలు ఇతర ప్రాంతాలకు వ్యాప్తి చెందకుండా కట్టడి చేశారు.పంట వ్యర్థలకు నిప్పు పెట్టొద్దని అధికారులు అవగాహన కల్పిస్తున్న కొంతమంది రైతుల్లో మార్పు రావడం లేదని స్థానికులు చేర్చించుకుంటున్నారు.

# ఎన్టీఆర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా**

కొత్తగూడెం టౌన్, మే 27 ప్రభాతవార్త:



సినిమా, రాజకీయ రంగాల్లో తెలుగువారి ఖ్యాతిని ప్రపంచవ్యాప్తం చేసిన ధీశాలి ఎన్టీఆర్ అని, ఆయన ప్రవేశపెట్టిన రూ. 2 కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు వంటి పథకాలు చారిత్రాత్మకమని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత



నటసార్వభౌముడు ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు గురువారం పాతకొత్తగూడెంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ కలిసి అక్కడ ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్టీఆర్ పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడని కొనియాడారు. నాడు ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగులు నింపాయని గుర్తుచేశారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లుగా భావించి పనిచేసిన ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, రామారావు, భవానీప్రసాద్, సాంబిరెడ్డి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ చూపాలి...

**- సింగరేణి ఆధ్వర్యంలో రాంపురంలో ఉచిత వైద్య శిబిరం**

రుద్రంపూర్, మే 28 ప్రభాతవార్త:

గ్రామ ప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ చూపించి, ఇలాంటి వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని సింగరేణి హెల్త్ ఆఫీసర్ లలిత కుమారి సూచించారు. సింగరేణి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో వీకేసీఎం ప్రాజెక్టు ప్రభావిత, పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా రాంపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో వైద్య నిపుణులు గ్రామ ప్రజలకు రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్) వంటి వ్యాధులకు పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత మందులు అందజేశారు. అలాగే ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఈ వైద్య శిబిరానికి గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. సింగరేణి సంస్థ ప్రజల ఆరోగ్య సంక్షేమానికి కట్టుబడి ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తుందని అధికారులు తెలిపారు. వీకేసీఎం ప్రాజెక్టు ఆఫీసర్



నరసింహ రావు మాట్లాడుతూ.. ప్రాజెక్టు పరిధిలోని గ్రామాల ప్రజలకు మరింత మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ లలిత కుమారి, వి.కె.సి.ఎం ప్రాజెక్టు ఆఫీసర్ నరసింహ రావు, వెల్ఫేర్ ఆఫీసర్ విక్టర్, ఏఐటీయూసీ నాయకులు ఎం.ఆర్.కే ప్రసాద్, ఐఎన్టీయూసీ నాయకులు గోపు కుమార్ ,ఇతర వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు

జూలూరుపాడు, ప్రభాతవార్త, మే 28:

దివంగత మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, కళామతల్లి ముద్దుబిడ్డ నందమూరి తారక రామారావు 103వ పుట్టినరోజు వేడుకలను మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని చంద్రుగొండ క్రాస్ రోడ్డు వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా గుండెపుడి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దుద్దుకూరి సుమంత్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకల సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన ఎన్టీఆర్ ప్రభుత్వ ఉద్యోగాన్ని వదిలేసి సినీరంగంలో అడుగుపెట్టి కళామతల్లి ముద్దుబిడ్డగా ప్రఖ్యాతి గడించారని అన్నారు. క్రమశిక్షణ, కఠోరశ్రమతో సినీ పరిశ్రమలో ప్రముఖునిగా భాసిల్లారని కొనియాడారు. ఆ తర్వాత ప్రజాసేవ లక్ష్యంగా తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలల్లోనే రాష్ట్ర ముఖ్య మంత్రి పదవిని అధిష్టించిన ఘన కీర్తి ఆయన సొంతమని అన్నారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం, సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి ప్రజల్లో చిరస్థాయిగా నిలిచారని కొనియాడారు. తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకుడు స్వర్ణ నరసింహారావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పీజీ కృష్ణమూర్తి, వడ్డే వెంకటనారాయణ, చావా వెంకటేశ్వర్లు, వెంకన్న, రామారావు, రమేష్, దుద్దుకూరి లక్ష



్మణరావు, ఎల్లంకి పుల్లయ్య, తిరుమలరావు, నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు. గుండెపుడిలో జరిగిన కార్యక్రమంలో గ్రామ పంచాయితీ సర్పంచ్ భుక్యా అరుణ, సొసైటీ చైర్మన్ కొమ్మినేని పాండురంగారావు, కాళ్ళూరి వెంకటేశ్వరరావు, కొమ్మినేని కృష్ణమూర్తి, చిలుకూరి శ్రీనివాసరావు, వేల్పుల గోపాలకృష్ణ, మాజీ సర్పంచ్ బానోతు నరసింహారావు, కృష్ణయ్య, ముక్తి రమేష్, పూనెం నవీన్, తిరుపతిరావు, బోడా హరిబాబు, కాళ్ళూరి ప్రవీణ్ కుమార్, ఆనగంటి ధనమయ్య, పూనాటి నరసింహారావు, జవ్వాజి వీర రాఘవులు, శ్రీనివాసరావు, బానోతు హనుమ, గాదె నరేష్, కోటయ్య పలువురు పాల్గొన్నారు.

# జీఎం కార్యాలయంలో ఆటల పోటీలు

రుద్రంపూర్, మే 28 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భముగా జనరల్ మేనేజర్ కొత్తగూడెం ఏరియా ఎం. షాలేం రాజు ఆదేశానుసారం కొత్తగూడెం ఏరియాలోని మహిళలకు గురువారం నుంచి శనివారం వరకు ఆటల పోటీలు నిర్వహించనున్నారు. అందులో భాగంగా మొదటి రోజు జీఎం కార్యాలయం, 3 ఇంక్లైన్ లేడీస్ క్లబ్ లో మహిళలకు ఆటల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ ఓ టు జీఎం కోటిరెడ్డి హాజరై ఈ ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో గెలుపొందిన మహిళలకు జూన్ 2వ తేదీన రుద్రంపూర్ ప్రగతి వనంలో సాయంత్రం నిర్వహించబడే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో బహుమతులు అందజేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్



ఓ టు జీఎం కోటిరెడ్డితో పాటు ఏజీఎం( ఫైనాన్స్) బీభత్సా, పర్సనల్ మేనేజర్ ఎల్ తిరుపతి, (డివైపిఎం) హరీష్, వెల్ఫేర్ ఆఫీసర్ విక్టర్, సీనియర్ పి.ఓ. మజ్జి మురళీ, సేవకోఆర్డినేటర్ సి.హెచ్. సాగర్, ఇతర అధికారులు, మహిళలు పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# పేద వర్గాల గుండెల్లో ఎన్టీఆర్ చిరస్మరణీయుడు

**- తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి**

**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**

కొత్తగూడెం టౌన్, మే 27 ప్రభాతవార్త:



పేదలు, బడుగు బలహీన వర్గాల గుండెల్లో స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) చిరస్మరణీయుడుగా నిలిచారని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు ఎన్టీఆర్ 103వ జయంతి సందర్భంగా గురువారం నియోజకవర్గ కేంద్రంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించి పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తం చేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని కొనియాడారు. సినిమా, రాజకీయ రంగాల్లో ఆయన సృష్టించిన ప్రభంజనం అనన్యమని, చలనచిత్ర పరిశ్రమలోనూ, రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేసి ప్రజల మన్ననలు పొందారన్నారు. రూపాయికి కిలో బియ్యం, జనతా వస్త్రాలు పక్కా గృహాల వంటి విప్లవాత్మక పథకాలతో పేదల సంక్షేమానికి ఆయన ఎనలేని కృషి చేశారని గుర్తుచేశారు. ఆ మహనీయుని ఆశయ సాధనకు, సమాజ శ్రేయస్సుకు ప్రతిఒక్కరూ పునరంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. నివాళులర్పిచినవారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు వాసిరెడ్డి మురళి తదితరులు వున్నారు.

---

# మండల వ్యాప్తంగా ఘనంగా బక్రీద్ వేడుకలు

చంద్రుగొండ ప్రభాతవార్త:



త్యాగానికి ప్రతీకగా నిలిచే ఈద్‌ఉల్‌అధా (బక్రీద్) పండుగను మండల ముస్లింలు గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో, ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకున్నారు. చంద్రుగొండ, తిప్పనపల్లి, మహ్మద్ నగర్, గ్రామాల్లో ఉదయాన్నే మసీదులకు, ఈద్గాలకు భారీ సంఖ్యలో తరలివచ్చిన ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) నిర్వహించారు. మత గురువులు (ఇమామ్‌లు) ప్రత్యేక ప్రార్థనలు చేయించి, పండుగ విశిష్టతను, ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని వివరించారు. హిందూ ముస్లిములు శాంతి, సౌభాగ్యాలు వెల్లివిరియాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక దువా చేశారు. పండుగ సందర్భంగా మండల వ్యాప్తంగా మత సామరస్యం ఉట్టిపడింది. ముస్లిం సోదరులకు హిందూ బంధువులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. నమాజ్ పూర్తయిన తర్వాత ముస్లింలు తమ ఇళ్లలో సాంప్రదాయబద్ధంగా ఖుర్బానీ ఇచ్చి ఆ మాంసాన్ని మూడు భాగాలుగా చేసి బంధువులకు, మిత్రులకు, పేదలకు పంపిణీ చేశారు.



# ఎన్టీఆర్ అందరివాడు...

తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన నేత ఎన్టీఆర్ మాత్రమే.

బిఆర్ఎస్ ఆధ్వర్యంలోనే లకారం ట్యాంక్ బండి పై ఎన్టీఆర్ విగ్రహం..

మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్... ఎన్టీఆర్ అంటే చాలా ఇష్టం..

ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు...

హాజరైన మాజీ ఎంపీ నామ, మాజీ ఎమ్మెల్యేలు సండ్ర,తాటి తదితరులు...

. ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త :



తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచే రూపం నందమూరి తారక రామారావు ది అని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.కుల వివక్షరహిత పార్టీని నిర్మాణం చేసిన ఘనత ఎన్టీఆర్ దేనని పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ 13వ జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని లకారం ట్యాంక్ బండ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు అజయ్ కుమార్ తో పాటు మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, తాటి వెంకటేశ్వర్లు లతో కలిసి వాడ ఎన్టీఆర్కు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. నా చిన్నప్పుడు దివిసీమ ఉప్పెన వచ్చినప్పుడు ఎన్టీఆర్ వచ్చినప్పుడు అభిమానులు బ్రహ్మరదం పట్టారని అన్నారు.ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రత్యాన్యాయ పార్టీ స్థాపించి అందరి మన్ననులు పొందారని పేర్కొన్నారు.25 సంవత్సరాల పైబడి వున్న పార్టీలు తెలుగు దేశం పార్టీ ఆ తరువాత భారత రాష్ట్ర సమితి మాత్రమే అని అన్నారు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ట్యాంక్ బండ్ ఎక్కడలేని విదంగా ఎన్టీఆర్ విగ్రహాన్నిఏర్పాటు చేసి ఎన్టీఆర్ చరిత్రని శిలా



ఫలకాలపై లికించ్చాం అని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక వాటిని ధ్వసం చేశారని అన్నారు.అంత ద్వేషం ఎందుకని ఎన్టీఆర్ అందరివాడని పార్టీలకు అతీతంగా అయనపై అందరికి గౌరవం ఉంటుందని అన్నారు. వల్లభనేని రామారావు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో పలు నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఎస్ నాయకులు కూరాకుల నాగభూషణం ఆర్ జె సి కృష్ణ,పగడాల నాగరాజు,బచ్చు విజయ్ కుమార్,కర్నాటి కృష్ణ,తాళ్లూరి జీవన్,బిక్కసాని ప్రశాంతి లక్ష్మి జస్వంత్, నాగండ్ల కోటేశ్వరరావు,బత్తుల మురళి,సామినేని హరిప్రసాద్, వీరు నాయక్,పొన్నం వెంకటేశ్వర్లు,సిరిపురపు సుదర్శన్,మోరంపూడి ప్రసాద్ కొల్లు పద్మ,షకీనా,జయకర్, రావూరి శ్రీను,హరిప్రసాద్, కోటేశ్వరరావు,గుత్తా రవి, రామారావు,ప్రదీప్,వెంకటేశ్వర్లు తదితర నాయకులు పాల్గొన్నారు.




## రైల్వే ట్రాక్ పై చిద్రమైన మృతదేహం. మార్చురుకి తరలించిన అన్నం

ఖమ్మం అర్బన్,మే28(ప్రభాత వార్త )



రైల్వే ట్రాక్ పై చిద్రమైన మృతదేహాన్నీ వ ా ం ్ ు ం ్ ు కి తరలించినసంఘటన గురువారం చోటు చేసు కుంది. వివరాలలోకి వెళితే బుధవారం రాత్రి జోద్పూర్ ఎక్స్ప్రెస్ రైలు నుండి బోనకల్ నాగులవంచ రైల్వే స్టేషన్ల మధ్యలో మధ్యప్రదేశ్ రాష్ట్రం నిముచ్ జిల్లా మానస గ్రామానికి చెందిన అర్జున్ బంజారా వలస కూలీగా స్వస్థలం నుండి చెన్నై వెళుతూ రాత్రి కోయంబత్తూర్ ఎక్స్ప్రెస్ నుండి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందినాడు మృతదేహం ముక్కలు ముక్కలై ఉన్నది మృతుడి వెంట తన సమీప బంధువులు నలుగురు ప్రయాణం చేస్తూ ఉన్నారు ఇతడు రైలు నుండి జారిపడిన విషయం తోటి ప్రయాణికులు తెలియపరచగా సమీప బంధువులు ట్రైన్ ని ఆపేసి బోనకల్ మొటమర్రి మధిర రైల్వే స్టేషన్ మాస్టర్లకు సమాచారం ఇచ్చి రైలు పట్టాల వెంట మృతదేహం కొరకు వెతికినారు.గురువారం ఉదయం మృతదేహం బోనకల్లు నుండి నాగులవంచవైపు డౌన్లైన్ రైలు పట్టాల మధ్యలో కనిపించగా రైల్వే పోలీస్ వారికి సమాచారాన్ని ఇచ్చి ఖమ్మం జిఆర్పి పోలీస్ వారు ఘటనా స్థలం వద్దకు చేరుకొని మృతదేహాన్ని ఘటనా స్థలం నుండి ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి తరలించుట కొరకు ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ కి సమాచారం అందించారు ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఖమ్మం నుండి అన్నం ఫౌండేషన్ అంబులెన్స్ తో ఘటనా స్థలం వద్దకు చేరుకొని మృతదేహం వద్దకు చేరుకొని రైల్వే పోలీసు హెడ్ కానిస్టేబుల్ ఆళ్ల సత్యనారాయణ రెడ్డి,కానిస్టేబుల్ రామకృష్ణ, కుటుంబ సభ్యుల సమక్షంలో మిట్ట మధ్యాహ్నం ఆ యువకుడి మృతదేహ ముక్కలన్నీ ఏరుకొని మూటగట్టుకుని రెండు కిలోమీటర్లు ఘటనా స్థలం నుండి రోడ్డు వరకు కర్రకట్టుకొని అక్కడి నుండి ఫౌండేషన్ అంబులెన్స్ లో ఖమ్మం వైద్యశాల మార్చరికి తరలించి భద్రపరిచారు.

## ఉచిత ఆన్లైన్ విద్యను సద్వినియోగం చేసుకోండి

### లక్ష్యంతో చదివి రాణించండి

### యువతకు మాజీ ఎంపీ నామ పిలుపు

ఖమ్మం టౌన్,ప్రభాతవార్త,మే 28





ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో జరిగిన కార్యక్రమంలో రాకేష్ రెడ్డి ఈ క్లాసెస్ యాప్ ను మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులకు నాణ్యమైన కోచింగ్ అందించాలనే లక్ష్యంతో చక్రవర్తి రూపొందించిన ఈ యాప్కు ఎనుగుల రాకేష్ రెడ్డి ఆర్థిక సహకారం అందించడం అభినందనీయమన్నారు. నిపుణుల బోధనతో ఇంటి నుంచే మొబైల్ ద్వారా క్లాసులు వినే అవకాశం ఉందన్నారు. తక్కువ ఖర్చుతో పోటీ పరీక్షలకు సిద్ధమవ్వొచ్చని, యువత క్రమశిక్షణతో చదివి లక్ష్యాలు సాధించాలని సూచించారు. బిట్స్ పిలానీ యూనివర్సిటీ నుంచి విద్యాభ్యాసం పూర్తి చేసిన రాకేష్ రెడ్డి మంచి ఉద్యోగావకాశాలను వదులుకొని స్వగ్రామానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ముందుకు రావడం ప్రశంసనీయమన్నారు. ప్రతి ఒక్కరి వద్ద ఉన్న మొబైల్ను సద్వినియోగం చేసుకొని ఈ యాప్ ద్వారా ఉచిత ఆన్లైన్ విద్యను పొందాలని, పోటీ పరీక్షల్లో రాణించాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యేలు తాటి వెంకటేశ్వర్లు, బొల్లం మల్లయ్య యాదవ్, ఆర్జెసి కృష్ణ, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయకుమార్, నాయకులు పగడాల నాగరాజు, నాగండ్ల కోటేశ్వరరావు, లకావత్ గిరిబాబు, మోరంపొడి ప్రసాదరావు, మరికంటి రేణుబాబు, వాకదాని కోటేశ్వరరావు, మాటేటి కిరణ్, రేగళ్ల కృష్ణ ప్రసాద్, షారుఖ్ తదితరులు పాల్గొన్నారు.

## దండా జ్యోతిరెడ్డికి స్వల్ప అస్వస్థ త



ఖమ్మం అర్బన్, మే 28(ప్రభాత వార్త )

ఖమ్మం కార్పొరేషన్ నాలుగవ డివిజన్ మాజీ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. గురువారం ఉదయం స్వల్ప చాతి నొప్పితో మమత హాస్పిటల్ లో జాయిన్ అయినారు.విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ నాయకులు మాజీ మంత్రివర్యులు పువ్వాడ అజయ్ కుమార్, మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు సత్తుపల్లి మాజీ శాసన సభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఖమ్మం డిసిసిబి మాజీ చైర్మన్ కురాకుల నాగభూషయ సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయకుమార్ మాజీ కార్పొరేటర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాగండ్ల కోటేశ్వరరావు కురాకుల వలరాజు బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం నగర మాజీ అధ్యక్షులు పగడాల నాగరాజు మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి పరామర్శించి, ఎండలు అధికంగా ఉన్న ఎడల ఆరోగ్యం పట్ల కొంత శ్రద్ధ చూపాలని అన్నారు.

## దళితరత్న వెలంగినికి సన్మానం

నర్మెట, మే 28 ప్రభాతవార్త :

నర్మెటకు చెందిన దళితరత్న అవార్డుగ్రహీత వేలంగిని సర్పంచ్ గోపగోని శ్రీధర్గౌడ్ వార్డు సభ్యులతో కలిసి గురువారం సన్మానించారు. శ్రీధర్గౌడ్ మాట్లాడుతూ విద్యావేత్త, సామాజిక సేవాకార్యకర్త వేలంగిని సమాజానికి సేవచేస్తూ అట్టడుగువర్గాల అభివృద్ధికి కృషిచేస్తూ మరిన్ని అవార్డులు సొంతం చేసుకోవాలని ఆశాభావం వ్యక్తంచేశారు.

# తెలుగు జాతి కీర్తిని ప్రపంచానికి చాటిన ఎన్.టీ రామారావు

### స్వర్గీయ ఎన్.టీ రామారావు 103వ జయంతి

ఏన్కూరు,మే 28, ప్రభాత వార్త :



తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు..మాజీ ముఖ్యమంత్రి. నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు జాస్తి జనార్ధన్ కొనియాడారు.నందమూరి జయంతి వేడుకలను మండలంలో అన్ని గ్రామాలలో నాయకులు..కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. తారక రామారావు103వ జయంతి వేడుకలను తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు జాస్తి జనార్ధన్ ఆధ్వర్యంలో ఏన్కూరు ప్రధాన సెంటర్లో ఉన్న ఎ న్.టీ.రామారావు కౌంస్య విగ్రహానికి..చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి తెలుగు తమ్ముళ్లకు పంపిణీ చేశారు. సమాజ సేవకు జీవితాన్ని అంకితం చేసిన స్వర్గీయ పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారక రామారావు అని ఆయన కొనియాడారు. సమాజమే దేవాలయం..ప్రజలే దేవుళ్లు..తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక.. నిరుపేదల గుండెల్లో కొలువై ఉన్న దైవం.. విశ్వావిఖ్యాత నటసార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామారా వు అని ఆయన అన్నారు.తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం తెలుగుదేశం పార్టీని స్థాపించి రాజకీయాలలో నూతన శకానికి నాంది పలికి ప్రజల నీరాజనాన్ని అందుకున్న సాటి లేని మేటి దిగ్గజం నందమూరి తారక రామారావు ఆయ న పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. నందమూరి తారక రామారావు పేరు వింటే చాలు ఇటు సినిమా ప్రపంచం మొదలుకొని..అటు రాజకీయాల వరకు పేరు మారు మోగుతూనే ఉంటుం దని అన్నారు.సినిమా పరిశ్రమలో నటుడిగా తన కంటూ ఒక పేజీని లిఖించుకొని నట సార్వభౌముడిగా నిలిచి పోయారని ఆమె అన్నారు.ఇక రాజకీయాలను సైతం తన పరిపాలనతో ఎంతోమంది పేద ప్రజలకు సేవ చేసిన గొ ప్ప నాయకుడిగా ఎదిగి పోయారని ఆయన అన్నారు.తెలుగు జాతి కీర్తిని యావత్తు ప్రపంచానికి తెలియజేసిన మ హానీయుడని ఆమె కొనియాడారు.తెలుగుదేశవ ఎన్నో ఒడిదడుగులకు తట్టుకొని మహాశక్తిగా ఎదిగిందన్నా రు.అందరం కలిసి కట్టుగా పనిచేసే తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకొద్దామని ఆయన పిలుపునిచ్చారు. తన నటనతో ప్రత్యేక గుర్తింపు సాధించుకుని.. ఎన్నో వైవిధ్యమైన పాత్రలు పోషించి..విలక్షణ నటుడిగా..రాజకీయ నాయకుడిగా..ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన ఎన్.టి.రామా రావు అన్ని రంగాలలో తనదైన ముద్ర వే శారని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో టీడీపీ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి కోపెల శ్యామల,తాళ్లూ రి అప్పారావు,తోట రాధాకృష్ణ, తోట గిరిజ,గవిని మధుసూదన్ రావు,గాదె శేషయ్య,కుంటముక్కల వెంకటేశ్వరరా వు, జుజ్జూర్ శ్రీనివాసరావు,వడ్డం రామారావు,తన్నీరు వెంకట రావు, మేడ ధర్మారావు,రాయల నరసింహారావు,స్వ ర్ణ కోటి,ఎల్లంపల్లి వేణు, సాయిలు నాగయ్య,మాదినేని లెనిన్,మాదినేని అశోక్, కోపెల రామారావు,కొనకంచి రామ కృష్ణ, కొమ్మూరి శంకరయ్య,ఏరువ నవీన్,పాల్గొన్నారు.

# నూతన పెట్రోల్ బంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం, తుళ్ళూరి

**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 28;**
అశ్వాపురం మండలం లోని మొండికుంట గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ఫిల్లింగ్ స్టేషన్ (పెట్రోల్ బంక్) ను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు,డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య ముఖ్య అతిథులు గా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం,తుళ్లూరి బ్రహ్మయ్య నిర్వాహకులకు,వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించి వ్యాపారంలో దినదినాభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఫిల్లింగ్ స్టేషన్



నిర్వాహకులు కమటం వెంకటేశ్వరరావు,కమటం నరేశ్ స్థానిక సర్పంచ్ లు మర్రి సంధ్య,మచ్చా



నరసింహారావు,ప్రజా ప్రతినిధులు,పలు పార్టీల నాయకులు, రైతులు, స్థానికులు పాల్గొన్నారు.

## త్యాగానికి ప్రతీకగా బక్రీద్

**- అశ్వాపురంలో భక్తి శ్రద్ధలతో ఘనంగా వేడుకలు**

**అశ్వాపురం,ప్రభాతవార్త, మే 28:**



అశ్వాపురం మండలంలో బక్రీద్ (ఈద్‌ఉల్‌అజ్హా) పండుగను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరుపుకున్నారు. తెల్లవారుజామున నుంచే మసీదులు ప్రార్థనలతో మార్మోగగా,చిన్నారుల నుంచి పెద్దల వరకు కొత్త దుస్తుల్లో ప్రత్యేక నమాజ్‌లలో పాల్గొన్నారు.ప్రత్యేక ప్రార్థనల అనంతరం దేశంలో శాంతి,సామరస్యం, సౌభ్రాతృత్వం నెలకొనాలని అల్లాహ్‌ను ప్రార్థించారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ "ఈద్



ముబారక్" అంటూ శుభాకాంక్షలు తెలియజేశారు.బక్రీద్ పండుగ త్యాగానికి,విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందని మత పెద్దలు పేర్కొన్నారు. సమాజంలో ప్రేమ,దయ, సేవాభావం పెంపొందించడమే ఈ పండుగ అసలైన సందేశమని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయం చేయడం ద్వారా మానవత్వాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అశ్వాపురం ప్రాంత ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, అధికారులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేస్తూ పండుగ వేడుకల్లో పాల్గొన్నారు.

## వైభవంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**అశ్వాపురం, ప్రభాతవార్త, మే 28;**
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి,తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు,తెలుగు జాతి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలుదిక్కులా వ్యాపింప చేసిన మహా నాయకుడు నటసార్వభౌముడు,స్వర్గీయనందమూరి తారక రామారావు103 వ జయంతి వేడుకలని అశ్వాపురం లో వైభవంగా నిర్వహించారు.అశ్వాపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ తన రాజకీయ ప్రస్థానం లో ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు.అనంతరంఅభిమానులు ఎన్టీఆర్ చిత్ర పటం ముందు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకుని సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో అశ్వాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ బానోత్ సదర్ లాల్, ఉప సర్పంచ్



తుళ్ళూరి ప్రకాష్ రావు,మాజీ ఎంపీటీసీ తుళ్ళూరి గంగా భవాని, మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత,ముత్తినేని వాసు, టిడిపి వాసు,రాయల సత్యనారాయణ,సాయిన్నీ సంపత్ కుమార్,ఎన్టీఆర్ అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# అశ్వాపురంలో ఎమ్మెల్యే పాయం విస్తృత పర్యటన

**- పలు అభివృద్ధి పనుల పరిశీలన, ప్రారంభోత్సవాలు, పలువురికి పరామర్శలు**

**అశ్వాపురం,ప్రభాతవార్త, మే 28:**



అశ్వాపురం మండలంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా మండలంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు.తొలుతగా మల్లెల మడుగు గ్రామ పంచాయతీ లో మల్లన్న స్వామి గుడి దగ్గర 25 లక్షల రూపాయల తో నిర్మిస్తున్న కల్వర్టు పనులను పరిశీలించారు.పనుల నాణ్యత,నిర్మాణ పురోగతి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు.పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు త్వరిత గతిన అందుబాటులోకి



తీసుకురావాలని అధికారులకు సూచించారు.అనంతరం మొండికుంట గ్రామ పంచాయతీ లో నూతనంగా నిర్మించిన శ్రీ వెంకటేశ్వర ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించి నిర్వాహకులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. గొందిగూడెం గ్రామం లో బాపనమ్మ చంద్రపాల(బాలరాజు) ఆదివాసుల ఇలవేల్పుల పండుగలో పాల్గొన్నారు.ఆదివాసీ సాంప్రదాయాలు,సంస్కృతి,పూర్వీకుల ఆచారాలు కాపాడుకోవటం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు.ప్రజలతో కలిసి సాంప్రదాయ నృత్యాలు,ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొని,ప్రజలతో కలిసి పండుగ ఉత్సాహాన్ని పంచుకున్న పాయం వెంకటేశ్వర్లు ఆదివాసి సంస్కృతి పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రజలకు తెలిపారు.అదే గ్రామంలో పాయం బోడమ్మ దశదిన కర్మల కార్యక్రమాలలో పాల్గొని కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.ఈ కార్యక్రమంలో గాదె కేశవరెడ్డి,ఓరుగంటి రమేష్, బూరెడ్డి వెంకటరెడ్డి,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,వేములపల్లి రమేష్,తుక్కాని మధుసూదన్ రెడ్డి,సర్పంచ్ లు కొంగ్రు అంజమ్మ,ఎనిక ఉషారాణి,మచ్చా నరసింహారావు,ఉపసర్పంచ్ ఎడమ సురేష్,ఎనిక రవి,ఆవుల రవి,చుంచు ఏకాంబరం,సోడే వెంకటేశ్వర్లు,వేముల విజయ్,నూకల సంపత్,తదితరులు పాల్గొన్నారు.




## అత్యంత భక్తిశ్రద్ధలతో బక్రీద్ ప్రార్థనలు

**మణుగూరు, ప్రభాతవార్త, మే 28:**



మణుగూరు మండలంలో గురువారం ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే బక్రీద్ పండుగను గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. మణుగూరు మండలం లోని పీవీ కాలనీ, మణుగూరు పట్టణంలోనిఓల్డ్ స్టోర్స్ వద్ద గల ఈద్గాల్లో ముస్లిం సోదరులు సామూహికంగా ప్రత్యేక ఈద్ నమాజ్ ఆచరించారు.ఈ సందర్భంగా మత పెద్దలు ప్రవచనం చేస్తూ బక్రీద్ విశిష్టతను తెలిపారు. ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మణుగూరు డీఎస్పీ వి. రవీంద్రారెడ్డి పర్యవేక్షణ లో మణుగూరు సీఐ పి. నాగబాబు ఆధ్వర్యంలో పోలీసులు ఈద్గాలు, మసీదుల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా బందోబస్తు నిర్వహించారు. తొలుత మండలం, పట్టణంలోని పలువురు ప్రముఖులు, మణుగూరు ఏరియా కార్మిక సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు, సింగరేణి అధికారులు, ఉద్యోగులు,మిత్రులు, శ్రేయోభిలాషులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## పరిశుభ్రతపై అవగాహన

**మణుగూరు, ప్రభాతవార్త, మే 28:**
మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ)లో గురువారం జాతీయ ఋతుక్రమ పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సునీల్ మాట్లాడుతూ మహిళలు,కిశోర బాలికలు నెలసరి పరిశుభ్రతపై సరైన అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని తెలిపారు.ప్రతి సంవత్సరం మే 28న జాతీయ ఋతుక్రమ పరిశుభ్రత దినోత్సవాన్ని నిర్వహించడం ద్వారా నెలసరి సంబంధిత అపోహలు, మచ్చ మరియు అపహాస్యాన్ని తొలగించి, ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రోత్సహించడం లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.అనంతరం నెలసరి పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేయించారు. అలాగే గర్భిణీ స్త్రీల కోసం ప్రత్యేక క్లినిక్ నిర్వహించి, రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ పావని, డి. పరంగిణి సత్తెమ్మ, జానకి,రాంప్రసాద్, కృష్ణ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పూసపల్లి ఓసి జాప్యానికి అధికార పార్టీ బాధ్యత లోపం

**ఇల్లందు అర్బన్ మే 27 ప్రభాతవార్త:**

పూసపల్లి ఓసి నిర్మాణంలో జరుగుతున్న తీవ్ర జాప్యానికి కాంగ్రెస్ పార్టీ, స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య వైఫల్యమే కారణమని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. ఈ మేరకు ఇల్లెందు నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు సిలివెరి సత్యనారాయణ, మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో సింగరేణి యాజమాన్యం ట్రస్ట్ ఫిట్ మైన్, జెకె5 ఓసీలను మూసివేయాలని భావించిన సమయంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో వాటిని పునరుద్ధరించారని తెలిపారు. సింగరేణి పుట్టినిల్లు అయిన ఇల్లెందు మనుగడను కాపాడేందుకు టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని పేర్కొన్నారు. పూసపల్లి ఓసి నిర్మాణం పర్యావరణ లేదా అటవీ అనుమతుల సమస్యల వల్ల ఆగిపోలేదని, ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య కుటుంబ సభ్యుల పేర్లపై ఉన్న భూములకు సంబంధించిన ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వివాదాల కారణంగానే పనులు నిలిచిపోయాయని ఆరోపించారు. ఒక కుటుంబ స్వార్థ ప్రయోజనాల కోసం ఇల్లెందు భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నారని విమర్శించారు. పూసపల్లి ప్రాంతంలో భూముల సర్వేకు సంబంధించిన పూర్తి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని, ఎమ్మెల్యే కోరం కనకయ్య భూముల వ్యవహారంపై బహిరంగ



చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. భూములపై నిజాయితీగా సర్వే నిర్వహిస్తే రాజీనామా చేసే ధైర్యం ఉందా అంటూ సవాల్ విసిరారు. మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ హయాంలో ఇల్లెందులో 100 పడకల ఆసుపత్రి, డయాలసిస్ కేంద్రం, ప్రధాన రహదారి, బస్ డిపో వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని తెలిపారు. అలాంటి అభివృద్ధిని పక్కనపెట్టి విమర్శలు చేయడం సరికాదన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో గర్భిణీలకు అవసరమైన వైద్య సేవలు కూడా సక్రమంగా అందడం లేదని ఆరోపించారు. గతంలో 30 పడకల ఆసుపత్రిని అభివృద్ధి చేసి గైనకాలజిస్ట్ సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ, మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్‌పై వ్యక్తిగత విమర్శలు చేస్తే ఆధారాలతో సమాధానం ఇస్తామని హెచ్చరించారు. కొందరు నాయకులు రాజకీయ ప్రాధాన్యం కోసం అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో యువజన, సోషల్ మీడియా నాయకులు గిన్నారపు రాజేష్, కాసాని హరిప్రసాద్, సత్తాల హరికృష్ణ, షేక్ చాంద్ పాషా పాల్గొన్నారు.

## పాల్వంచలో ఘనంగా ఎన్టీఆర్ 103వ జయంతి వేడుకలు

**పాల్వంచ, మే 28, ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలోని దమ్మపేట సెంటర్‌లో స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 103వ జన్మదిన వేడుకలను ఎన్టీఆర్ అభిమానులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వనమా రాఘవేందర్, కిలారు నాగేశ్వరరావు మాట్లాడుతూ.. "స్వర్గీయ ఎన్టీఆర్ ఏ ఒక్కరికో చెందిన నాయకుడు కాదు.. ఆయన తెలుగుజాతి ఆత్మగౌరవానికి ప్రతీక" అని పేర్కొన్నారు. కేవలం తొమ్మిది నెలల వ్యవధిలో పార్టీని స్థాపించి ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన గొప్ప ప్రజానాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఎన్టీఆర్ జయంతిని పురస్కరించుకుని దమ్మపేట



సెంటర్‌లో సుమారు 2000 మంది పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం విశేషంగా నిలిచింది. పెద్ద ఎత్తున అభిమానులు, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో కనగాల బాలకృష్ణ, కళ్యాణ లక్ష్మీ మ్రపతి, మాజీ జడ్పీ చైర్మన్ బరపటి వాసుదేవరావు, మల్లెల రవిచంద్ర, కాంపల్లి కనకేష్, మున్సిపల్ కార్పొరేటర్ గుణ చరిత్, భూక్య రాంబాబు, నామ కీర్తన, తిరుమల రమేష్, మిల్లు రమేష్, రావి బుల్లయ్య, మల్లెల శ్రీరామ్ మూర్తి, కాల్వ ప్రకాష్, ఆర్కే, చావా శ్రీను, ముత్యాల ప్రవీణ్, చందు నాయక్, దాసరి నాగేశ్వరరావు, పాములపాటి సీతారామయ్య, డిష్ ప్రసాద్, కనగల రాంబాబు, నల్లమల్ల సత్యం, దోప్పలపూడి సురేష్, నామ నవీన్, చింతలచెరువు దుర్గాప్రసాద్, భూక్య వీరన్న, ఏనుగుల శ్రీను, పత్తిపాటి శ్రీను, బీఆర్ఎస్వీ దుర్గాప్రసాద్, డీఆర్‌కే రామకృష్ణ, తొంగల వెంకన్న, శంకర్, రాము, బొల్లోరి గూడెం సేవియా, శేఖర్, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# త్యాగ నిరతికి, త్యాగానికి ప్రతీక బక్రీద్

**- డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల**

**- ఈద్గాల వద్ద శుభాకాంక్షలు తెలిపిన కొత్వాల దంపతులు**

**పాల్వంచ, మే 28 ప్రభాతవార్త:**



త్యాగానికి, త్యాగ నిరతికి ప్రతీకగా ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు నిర్వహించుకొనే పండుగ బక్రీద్ (ఈద్ ఉల్ అదా) అని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ముస్లిం సోదరుల పవిత్రమైన బక్రీద్ పండుగ సందర్భంగా పాల్వంచ ఇందిరా కాలనీలోని ఈద్గా వద్ద కొత్వాల, పాత పాల్వంచలోని ఈద్గా వద్ద కొత్వాల సతీమణి, 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి దంపతులు ముస్లిం సోదరులను కలుసుకొని, వారికి ఈద్ ముబారక్ తెలిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... త్యాగంతో పాటు భక్తికి, దానధర్మాలకు గుర్తు అయినా



బక్రీద్ పర్వదినం ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. అల్లాపై ప్రవక్త ఇబ్రహీం చూపిన అచంచలమైన విశ్వాసానికి, అంకితభావానికి ప్రతీక బక్రీద్ అన్నారు. సమాజంలో వున్న పేదరికం, అసమానతలను తొలిగించి అందరిని సమానంగా ఆదరించడమే నిజమైన బక్రీద్ అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో 46వ డివిజన్ కార్పొరేటర్ కొత్వాల విమలాదేవి, 6వ డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ బీఎస్ రావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు వై. వెంకటేశ్వర్లు, చింతా నాగరాజు, పైడిపల్లి మహేష్, చాంద్ పాషా, ఉండేటి శాంతి వర్ధన్, బాషా, షఫి, చింతలచెర్వు రమేష్, పాత పాల్వంచ ముస్లిం మైనారిటీ నాయకులు సయ్యద్ యాకుబ్, షేక్ జానీమియా, ఎండీ నజీర్, షేక్ రెహ్మాన్, సయ్యద్ కరీం, షేక్ ఖాజామియా, ఇమామ్ అజ్మత్ అలీ, జలీల్, యాకుబ్, మున్నా, షబ్బీర్, కాంగ్రెస్ నాయకులు మసనం శరత్, బూసి శ్రీను, అక్కల రాంబాబు, తిరుమలరావు, యాటా నాసి, తదితరులు పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## మహిళా శక్తికి చీరల కానుక

**- 13వ వార్డులో మహిళలకు చీరల పంపిణీ చేసిన కౌన్సిలర్ దండు సారయ్య**

**ఇల్లందు, మే 28, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం గురువారం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ దండు సారయ్య మహిళలకు చీరలను పంపిణీ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ చీరల పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. మహిళలు ప్రభుత్వం అందజేసిన చీరలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతి ఏటా సద్దుల బతుకమ్మ సందర్భంగా చీరలను పంపిణీ చేసేవారని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల అనంతరం మళ్లీ పంపిణీ చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్పీ కృష్ణవేణి, మహిళలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## మణుగూరులో ఘనంగా ఎన్టీఆర్ జయంతి

**మణుగూరు, ప్రభాతవార్త, మే 28:**

మణుగూరులో మాజీ ముఖ్యమంత్రి, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) 103వ జయంతి వేడుకలను గురువారం పినపాక నియోజకవర్గ అడహాక్ కమిటీ సభ్యులు వట్టం నారాయణ దొర, వాసిరెడ్డి చలపతి రావు ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మణుగూరు పట్టణంలోని ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బచ్చల భారతి, మాజీ మండల అధ్యకులు దొడ్డి కృష్ణ, పార్టీ సీనియర్ నేతలు ఉప్పలపాటి రాంబాబు, ఎలమటి పూర్ణచంద్రరావు, మద్దెల భద్రయ్య, కుడితిపూడి కోటేశ్వరరావు చింతపల్లి శ్రీరాములు, ముమ్మనేని సత్యనారాయణ, బొల్లా ఆంజనేయులు, తాత రామారావు, దర్పునేని హరి మేదరమెట్ల నాగేశ్వరావు, ఎగ్గడి వెంకటేశ్వర్లు, బచ్చల సుమేష్, పెద్దిని నవీన్, మహిళ నేతలు కమ్మరునిషా బేగం, చావా శ్రీదేవి, మడి శాంత, శ్రీరాముల రమ మండలం లోని పలు రాజకీయ పార్టీల నాయకులు దొబ్బల వెంకటప్పయ్య, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, త్రిమూర్తులు, పొగాకు వెంకటేశ్వర్లు, దుగ్యాల సుధాకర్, మంగి వీరయ్య, బిజెపి నాయకులు పున్నం బిక్షపతి, సిపిఎం నాయకులు నెల్లూరు నాగేశ్వరావు, సంత్రపల్లి సాంబశివరావు పాల్గొన్నరు.



## ఎన్టిఆర్‌కు నివాళి అర్పించిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, మే 28 (ప్రభాతవార్త):**
మండల పరిధిలోని గండుగులపల్లి గ్రామంలో స్వర్గీయ నందమూరి తారకరామారావు 103వ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయిన మహానేత రాజకీయాల్లోనే కాకుండా సినీరంగంలో కూడా



విశిష్టసేవలు అందించారని కొనియాడారు. పేదప్రజల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజానాయకుడిగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. తెలుగువారి గౌరవాన్ని దేశవ్యాప్తంగా చాటిచెప్పిన మహనీయుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు అని ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే జారె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో అకాల వర్షం బీభత్సం:

### విరిగిపడిన విద్యుత్ స్తంభాలు
### రంగంలోకి దిగిన సిబ్బంది

**దమ్మపేట, మే 28, (ప్రభాతవార్త):**
దమ్మపేట గ్రామపంచాయతీ పరిధిలో హఠాత్తుగా కురిసిన అకాల వర్షం, ఈదురు గాలుల కారణంగా పలు ప్రాంతాల్లో భారీ నష్టం వాటిల్లింది. గాలుల ధాటికి పలుచోట్ల విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. ప్రధానంగా



మందలపల్లి సెంటర్ నుండి దమ్మపేట ప్రధాన రహదారిపై స్తంభాలతో పాటు భారీ చెట్లు పడటంతో విద్యుత్ లైన్‌లు దీనివల్ల పలు ప్రాంతాల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడమే కాకుండా, విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. సమాచారం అందుకున్న వెంటనే విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది తక్షణమే స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. రోడ్లపై పడిన చెట్లను తొలగించి రాకపోకలను పునరుద్ధరించేందుకు సిబ్బంది ముమ్మరంగా శ్రమిస్తున్నారు. మరోవైపు విద్యుత్ తీగలు తెగిపడటం, స్తంభాలు దెబ్బతినడంతో విద్యుత్ శాఖ అధికారులు ప్రత్యేక సిబ్బందిని రంగంలోకి దించారు. తెగిపోయిన లైన్లను, దెబ్బతిన్న విద్యుత్ స్తంభాలను త్వరితగతిన మరమ్మతులు చేసి, ప్రజలకు వీలైనంత త్వరగా విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఉన్నతాధికారులు సిబ్బందిని ఆదేశించారు. యుద్ధప్రాతిపదికన సాగుతున్న ఈ పునరుద్ధరణ పనులను స్థానిక అధికారులు, నాయకులు పర్యవేక్షిస్తున్నారు.

## ఎంఎస్‌పి ఆర్డర్ ప్రతుల దహనం

**దమ్మపేట, మే 28, (ప్రభాతవార్త):**
కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు అసమగ్రమైన మద్దతు ధరలను(ఎంఎస్‌పి) నిర్ణయించడాన్ని నిరసిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా మండలంలోని గురవాయిగూడెంలో ఎంఎస్పి ఆర్డర్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు మోరంపూడి శ్రీనివాసరావు, అఖిలభారత ఐక్య రైతు సంఘం పాల్వంచ డివిజన్ అధ్యక్షులు పందూరి వీరబాబు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఆర్థిక వ్యవహారాల మంత్రివర్గ ఉపసంఘం ( సిసిఈపి) 14 రకాల ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలు ( యంఎస్పి) 202627 సం. నకు పెంచడానికి నిర్ణయం తీసుకుంది. 12 సంవత్సరాల క్రితం అధికారంలోకి రాకపూర్వం స్వామినాథన్ కమిటీ సిఫారసులను అనుసరించి సమగ్ర వ్యవసాయ ఉత్పత్తి ఖర్చుల ప్రాతిపదికన కనీస మద్దతు ధరలను నిర్ణయిస్తామని కేంద్ర ప్రభుత్వం వాగ్దానం చేసింది. కానీ ఏనాడు ఆ ఊసుకే పోలేదన్నారు. దేశంలో ఓ పక్క ఆకాశాన్ని అంటుతున్న ధ!!రతో ఉక్కిరిబిక్కిరి అవుతుంటే ప్రభుత్వం తనను తాను సమర్ధించుకోవడం సిగ్గుచేటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ మణికంఠ, రాము, ముత్యాలరావు, పోతురాజు తదితరులు పాల్గొన్నారు.




## నందిపాడులో కేంద్రప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

**అశ్వారావుపేట రూరల్, మే 28 (ప్రభాతవార్త):**
మండల పరిధిలోని నందిపాడులో ఎస్‌కెఎం, ఏఐయుకెఎస్ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన వ్యవసాయ ఉత్పత్తుల మద్దతు



ధరలను నిరసిస్తూ కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఎస్‌కెఎం జాతీయ నాయకులు కిచ్చల రంగారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇటీవలే నిర్ణయించిన రైతు పంటకు మద్దతు ధరలను శాస్త్రీయంగా నిర్ణయించలేదని దీనివల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని ఈ ధరలను సవరించి వెంటనే స్వామినాథన్ సిఫారసులకు అనుగుణంగా గంటలకు మద్దతు ధరను ప్రకటించాలని అలా చేయని యెడల తీసివేతగా రైతాంగం పోరాటాలు నిర్వహిస్తారని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కేయం జిల్లా నాయకులు కల్లూరు కిషోర్, ముద్దా బిక్షం, పోతుగంటి లక్ష్మణ్, టియుసిఐ నాయకులు పార్టీ నాయకులు పి వై ఎల్ నాయకులు రామకృష్ణ, కే పద్మ స్థానిక నాయకులు శ్రీరాములు, కారం ధర్మ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## గాలీ వానకు విరిగిన చెట్లను సిబ్బందితో తొలగించిన సర్పంచ్

### కొనసాగుతున్న తొలి దశ జనగణన సర్వే వివరాల పరిశీలన

**దమ్మపేట, మే 28, (ప్రభాతవార్త):**
గురువారం ఉదయం వీచిన గాలులు, ఉరుములు, మెరుపుల వర్షానికి దమ్మపేట మండల కేంద్రంలో వృక్షాలు నేలకూలాయి. సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు ఆధ్వర్యంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు దమ్మపేట గ్రామ పంచాయతీ పరిధిలో గల ప్రాంతాల్లో విరిగిన చెట్లను గుర్తించి, వాటిని తొలగించి రాకపోకలకు అంతరాయం లేకుండా సిబ్బందితో పని చేయించారు. ముఖ్యంగా కరెంట్ లైన్‌ల క్రింద గల చెట్లను గుర్తించి సంబంధిత బాధ్యులకు కరెంట్ లైన్ల క్రింద చెట్లను ముందస్తుగా తొలగించాలి అని తెలియజేశారు. తదనంతరం గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న తొలి దశ జనగణన సర్వేలో పాల్గొని సంబంధిత అధికారులను సర్వే వివరాల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, ధర్మసోతు పద్మ, సిబ్బంది సాయి, గోపి తదితరులు పాల్గొన్నారు.






## గాలివాన బీభత్సం

### విరిగిన చెట్లు,విద్యుత్ స్తంభాలు 6 ఎకరాల్లో అరటి, మామిడి ధ్వంసంనేలకొరిగిన భారీ వృక్షాలు

**దమ్మపేట రూరల్ మే 28 (ప్రభాతవార్త) :**
మండల వ్యాప్తంగా గురువారం ఉదయం ఈదురు గాలులతో కూడిన వర్షం 30 నిమిషాల్లో బీభత్సం సృష్టించింది.భారీ ఈదురు గాలుల దాటికి చెట్లు విరిగి విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. దీనితో మండల కేంద్రంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. గాలివాన బీభత్సానికి పోలీస్ స్టేషన్





వద్ద భారీ వృక్షం నేలకొరిగింది. విద్యుత్ స్తంభం విరిగి వైర్లు తెగిపడ్డాయి. కొత్తపేట, మోడల్ కాలనీలలో నేలకొరిగిన చెట్లు. బ్రాందీ షాపు వద్ద రేకుల షెడ్డు రేకులు లేచిపోయాయి.విద్యుత్తు స్తంభాలు విరగడంతో ట్యాంకుల నుంచి నీటి సరఫరా ఆగిపోయింది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో త్రాగటానికి నీళ్లు లేక ప్రజలు నానా అవస్థలు ఎదుర్కొన్నారు. మామిడి, అరటి రైతులు తీవ్రంగా నష్టపోయారు. గాలి బీభత్సానికి దమ్మపేట గ్రామానికి చెందిన పానుగంటి చిట్టిబాబు, నాలుగు ఎకరాలు అరటి తోట చిట్యాల సీతామహాలక్ష్మి కి రెండున్నర ఎకరాలు అరటి తోట నేలకొరిగింది. చేతికొచ్చిన అరటి పంట నేలకొరవడంతో రైతులకు అపార నష్టం వాటిల్లింది.పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. గాలి వానకు ధ్వంసమైన ప్రదేశాలను పంచాయతీ సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబులు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీను, వార్డు సభ్యులతో కలిసి గ్రామంలోని చెట్లు, విద్యుత్ స్తంభాలు పడిపోయిన ప్రాంతాలను గుర్తించి చర్యలు చేపట్టారు. విద్యుత్ అధికారులు యుద్ధ ప్రతిపాదికన విద్యుత్ పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు. మరోపక్క జాతీయ రహదారిపై పడిన చెట్లను ఎస్సై రాజేష్ కుమార్, తన సిబ్బందితో కలిసి దగ్గరుండి ట్రాఫిక్ కి ఎటువంటి అంతరాయం లేకుండా జెసిబి సహాయంతో రోడ్డుపై చెట్లను తొలగించారు. భారీ వృక్షాలు విద్యుత్ స్తంభాలు పడిపోవడంతో చెట్లు తొలగిస్తూ విద్యుత్తు స్తంభాలను ఏర్పాటు చేస్తూ విద్యుత్ సిబ్బంది శ్రమిస్తూనే ఉన్నారు. రేకుల షెడ్లు పూరి గుడిసెల్లో ఉంటున్న వారు అరగంట పాటు ప్రాణాలను చేతుల్లో పెట్టుకుని బిక్కు బిక్కు మంటూ గడిపారు. ఉక్కపోతలతో అల్లాడుతున్న జనానికి కొద్దిగా ఉపశమనం కలిగించిన గాలివాన సృష్టించిన బీభత్సానికి ప్రజలు భయబ్రాంతులకు గురయ్యారు.

## మామిడి రైతులను ఆదుకోవాలి బీజేపీ నాయకులు తంబళ్ల రవి

**దమ్మపేట రూరల్ మే 28 (ప్రభాతవార్త) :**
గాలివానల వల్ల నష్టపోయిన మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బిజెపి నాయకులు తంబళ్ల రవి డిమాండ్ చేశారు.వారు మాట్లాడుతూ అకాల వర్షం వల్ల మామిడి రైతులకు తీవ్ర నష్టం కలిగిందని,మామిడి రైతులను ఆదుకోవడం చాలా అవసరం,చేతికొచ్చిన పంట చేజారిపోవడంతో రైతులు ఆర్థికంగా ఎంతో నష్టపోతారని,ఇలాంటి క్లిష్ట సమయంలో వారికి తక్షణ సాయం అందించడం ప్రభుత్వం బాధ్యత,రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే నష్టపోయిన తోటలను సందర్శించి,క్షేత్రస్థాయిలో సర్వే జరిపి నష్టాన్ని ఖచ్చితంగా అంచనా వేయాలని,నష్ట పోయిన రైతులకు వెంటనే న్యాయం చేయాలని బీజేపీ నాయకులు తంబళ్ల రవి డిమాండ్ చేశారు.



## వైరాలో ఘనంగా ఎన్టీఆర్ 103 జయంతి వేడుకలు

వైరా టౌన్ మే 28 (ప్రభాతవార్త)

వైరా నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు నందమూరి తారక రామారావు 103వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గౌరవ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్



నాయక్ అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన అన్న ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సి రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ బోళ్ళ గంగారావు, మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ కట్ల సంతోష్, నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, శీలం చంద్రశేఖర్ రెడ్డి, పొదిల హరినాథ్, డాక్టర్స్ సెల్ అధ్యక్షులు డాక్టర్ కాపా మురళి కృష్ణ, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ దొడ్డ పుల్లయ్య, అధికార ప్రతినిధి పమ్మి అశోక్, జనరల్ సెక్రటరీ పణితి శ్రీనివాస్ రావు, మాజీ మున్సిపల్ ఛైర్మన్ సూతకాని జైపాల్, మాజీ ఏఎంసీ ఛైర్మన్ బీడీకే రత్నం, పట్టణ కాంగ్రెస్ నాయకులు వీరంశెట్టి సీతారాములు, ధర్నా రాజశేఖర్, కౌన్సిలర్ పణితి సైదులు, పాలేటి నరసింహారావు, మిట్టపల్లి నాగి, జాలాది రామకృష్ణ, నార్వనేని అశోక్, వాంకుడోత్ భిక్యా, సయ్యద్ అన్వర్, తోటకూర గోపి, నారపోగు రవి, మెరుగు వెంకటి, కంభంపాటి సత్యనారాయణ, వున్నవరపు ఏడుకొండలు, మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, నియోజకవర్గ ఇంచార్జి చెరుకూరి చలపతిరావు, టీడీపీ మండల అధ్యక్షులు కిలారు సురేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ టీడీపీ నాయకులు మోత్కురి వెంకటేశ్వర రావు, మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీవోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలి.

### సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి

### కామేపల్లి మండలంలో సిఐటి యులో చేరిన వివోఏలు

కామేపల్లి,మే 28 ప్రభాతవార్త:

వీవోఏలను సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.నవీన్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలో సిఐటియు కామేపల్లి మండల కన్వీనర్ బాదావత్ శ్రీనివాస్ అధ్యక్షతన వీవోఏల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్.నవీన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల బలోపేతం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో వీవోఏలు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అయితే ప్రభుత్వం వారి సేవలను వినియోగించుకుంటూ కనీస ఉద్యోగ భద్రత, వేతనాలు కల్పించకపోవడం అన్యాయమన్నారు. వీవోఏలను వెంటనే సెర్ఫ్ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం, ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం వైరా నియోజకవర్గ కార్యదర్శి దుగ్గి కృష్ణ మాట్లాడుతూ పెండింగ్ బకాయిలను విడుదల చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సందర్భంగా కామేపల్లి మండలంలోని వీవోఏలు భారీగా సిఐటియులో చేరారు. అనంతరం వీవోఏల నూతన కమిటీని ఏర్పాటు చేశారు. నూతన మండల అధ్యక్ష,కార్యదర్శులుగా మలోత్ గోపి, వి.సుజాత మరో పది మంది సభ్యులతో నూతన కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మంగీలాల్, గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జి.కుమార్, వీవోఏల సంఘం నాయకులు పద్మ, మంగమ్మ, నిర్మల, విజయలక్ష్మి ్మ, అనూష, అన్నపూర్ణ, వీరారెడ్డి, ముత్తమ్మ, శారద, మాన్సింగ్, రాంజీ, జ్యోతి, రవి, ఆనంద్ రావు తదితరులు పాల్గొన్నారు.



## మండలంలో ఘనంగా బక్రీద్ వేడుకలు.

ఏన్కూరు,మే 28, ప్రభాతవార్త :

మండలంలో బక్రీద్ వేడుకలను ముస్లిం సోదరులు అత్యంత భక్తిశ్రద్ధలతో.. ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. భక్తి కి.. త్యాగానికి.. సహనానికి.. ప్రతీక.. బక్రీద్ పండగ దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ము స్లిం సోదరులు బక్రీద్ పండుగను జరుపుకున్నారు. ఈసందర్భంగా ముస్లిం సోదరులు తెల్లవారుజామునే నిద్ర లేచి.. తలంటు స్నానాలు చేసి.. నూతన దుస్తులు ధరించి.. మసీదుల వద్దకు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు తరలి వ చ్చి సామూహిక ప్రత్యేక నమాజ్



ప్రార్థనలు చేశారు. మత పెద్దలు ఖురాన్ పఠించారు. దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం.. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థనలు చేశారు. త్యాగానికి ప్రతిరూపమైన జీవితాంతం ఆ పదం వీడ ని దైవ ప్రవక్త.. హజ్రత్ ఇబ్రహీం.. అల్లాహు ప్రసన్నం కోసం చేసిన మహోన్నత త్యాగాన్ని బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులు స్మరించుకున్నారు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని ఒకరినొకరు అలింగనం చేసుకుంటూ ఈద్ ము బారక్ అంటూ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. చిన్నారుల నుంచి పెద్దల వరకు కొత్త దుస్తులు ధరిం చి పండుగ సంబరాలలో పాల్గొన్నారు. మండల పరిధిలోని గార్లఒడ్డు.. బురదరాఘవపురం. .తిమ్మారావుపేట.. ఏను కూరు తదితర గ్రామాలలో బక్రీద్ పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో ముస్లిం సోదరులు జరుపుకోవడం జరిగింది. త్యాగానికి ప్రతీకగా.. ప్రేమ సహనం తోటి వారికి సహాయపడే గుణం కలిగి ఉండాలని.. నిష్కలంకమైన భక్తినే భగ వంతుడు మెచ్చుతాడని గురువు ప్రబోధించారు. ఈ పండగ సందర్భంగా మసీదులో ముస్లిం మత పెద్దలు మాట్లా డుతూ.. బక్రీద్ అనేది త్యాగానికి.. సమాజ ఐక్యతకు ప్రతీక అన్నారు. మానవత్వాన్ని.. సహయ సహకారాన్ని నేర్పే పండుగ అని పేర్కొన్నారు. అదే విధంగా పలువురు ముస్లిం సోదరులు మాట్లాడ ుతూ.. త్యాగ నిరతికి బక్రీద్ పండు గ నిదర్శనమని అన్నారు. ధనిక.. పేద అన్న తారతమ్యం లేకుండా స్వార్థం.. ద్వేషాలకు అతీతంగా ముస్లిం సోదరు లు భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుం టున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దాన గుణము. సేవాగుణం.. అలవ ర్చు కోవాలని తెలిపారు. అనంతరం గ్రామాలలో ముస్లిం సోదరులు ప్రత్యేక విందులు ఏర్పాటు చేసి ఆనందాన్ని పం చుకున్నారు. ప్రజా ప్రతినిధులు.. వివిధ రాజకీయ పార్టీల నాయకులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలి పారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## కామేపల్లి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన

### మద్దులపల్లి ఏన్కూర్ ప్రధాన రహదారిలో రాస్తారోకో

### ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

కామేపల్లి, మే 28 ప్రభాతవార్త:

కామేపల్లి సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం ని ర్వహించారు. కేరళ మాజీ ముఖ్యమంత్రి పినరై విజయన్ ఇంటి పై ఈడి దాడులను నిరసిస్తూ మద్దులపల్లి ఏన్కూర్ ప్రధాన రహదారిలో రాస్తారోకో నిర్వహించా రు. ప్రధాని నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. దేశంలో పరిపాలించిన సిపిఎం పార్టీ ముఖ్యమంత్రులు, మంత్రుల పై ఏనాడు అవినీతి ఆరోపణలు లేవనిఈ సందర్భంగా సిపిఎం నాయకులు అ న్నారు. మచ్చలేని నాయకులుగా పరిపాలన నిర్వహించిన నాయకులపై బిజెపి కావాలని ఈడీ దాడులు జరపటం దుర్మార్గ చర్యగా భావిస్తూ నరేంద్ర మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేసినట్టు తెలిపారు. ఈ కా ర్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు దుగ్గి కృష్ణ, పార్టీ మండల కార్యదర్శి అంబటి శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు బాదావత్ శ్రీనివాస్, శాఖ కార్యదర్శి అడప ఉ పేందర్, లావణ్య, వీరన్న, కుందూరు వెంకటరెడ్డి, మేడ నాగేశ్వరరావు, అడపా రామ నాథం, గిరిజన సంఘం నాయకులు మం గీలాల్, డివైఎఫ్ఐ మండల నాయక ులు శ్రీకాంత్, వెంకటాచారి, వెంకన్న, అంగడాల సైదులు, రమేష్, సత్తి మల్లయ్య, కోటేరు నర్సి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






## సుమారు 12 కోట్ల విలువైన మొక్కజొన్నలు కొనుగోలు

### సకాలంలో రుణాలు చెల్లించండి సొసైటీ ఛైర్మన్ దుగ్గినేని

కారేపల్లి : మే 28 ప్రభాతవార్త

కారేపల్లి సొసైటీ ఆధ్వర్యంలో మాదారం గ్రామంలో ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ద్వారా సుమారు 12 కోట్ల రూపాయల విలువైన మొక్కజొన్నలు కొనుగోలు చేసినట్లు కారేపల్లి సొసైటీ ఛైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు. కారేపల్లి సొసైటీ కార్యాలయంలో జరిగిన పాలకవర్గ సమావేశంలో ఛైర్మన్ మాట్లాడుతూ వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పట్టుదలతో ఏర్పాటు చేసిన ప్రభుత్వ మొక్కజొన్న



కొనుగోలు కేంద్రం ద్వారా రైతుకు మద్దతు ధర కల్పించటం జరిగిందని అన్నారు. రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే మరి కొంతమంది రైతులకు రుణ సౌకర్యం కల్పించవచ్చుని అన్నారు. సొసైటీ ద్వారా మాధారంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ద్వారా 803 రైతులకు సంబంధించి రూ.11.94 కోట్ల విలువైన 49758.50 క్వింటాళ్ళ మొక్కజొన్నను కొనుగోలు చేయటం జరిగిందన్నారు. దీని ద్వారా రైతులకు రూ.2.99 కోట్లు లాభం చేకూరిందన్నారు. మొక్కజొన్న కొనుగోలు సంబంధించి ప్రభుత్వం పైకం విడుదల చేసిందని, రైతు ఖాతాలో !!మదు రోజులలో రైతు ఖాతాలలో జమ కానున్నాయని తెలిపారు. సొసైటీ రుణ వసూళ్లపై ప్రత్యేక కార్యాచరణ చేసినట్లు తెలిపారు. రైతులు తప్పని సరిగా వడ్డీలు చెల్లించి రుణాలు రెన్యూవల్ చేసుకోవాలన్నారు. రుణాల రెన్యూవల్ చేసుకోవటం ద్వారా రుణమాఫీ, పావలా వడ్డీ రాయితీ పొందవచ్చున్నారు. బకాయిల వసూళ్లకు ఇప్పటికే న్యాయపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే బకాయిదారులకు నోటీసులు ఇవ్వటం జరిగిందన్నారు. రికవరీ సెక్షన్ ద్వారా రుణ వసూళ్లకు జప్తులు, తనఖా పెట్టిన భూములపై జెండాలు పెట్టి స్వాదీనంకు చర్యలు జరుగుతున్నాయన్నారు. రైతు సోదరులు సొసైటీని వినియోగించుకోవటం ద్వారా అర్థిక అభివృద్ధి చెందాలని కోరారు. ఈ సమావేశంలో కార్యదర్శి య్!!ల్లు హనుమంతరావు, డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, మర్సకట్ల రోషయ్య, కొత్తూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేత ఎన్టీఆర్ 103 వా జయంతి వేడుకలు

కారేపల్లి మే 28 ప్రభాతవార్త

జిల్లా టిడిపి నాయకులు మండేపూడి శ్రీనివాస్ రావుఆధ్వర్యంలో సోమవారం కారేపల్లి బస్టాండ్ సెంటర్ లో 103వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . మండేపూడి శ్రీనివాస్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రోగులకు బ్రెడ్ పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ,యువత గంగారబోయిన శ్రీనివాస్, ఉప సర్పంచ్ పెద్దమ్మ భాగ్యలక్ష్మి ్మ, చిన్ని శ్రీనివాస్, దుద్దుకూరి వెంకన్న ఎలాగందుల మధు హోటల్ రాము, కంచి సాయి, బిక్కుదంపతులు, హున్య, సాయిన్ని సాయిదయ్య, నరసింహారావు,; నూకలనగేష్, శేషయ్య, రామకృష్ణ, నాగేశ్వరరావు, వట్టం సూర్యం, మత్రు ,బిక్కు, రాజు, అభిమానులు కార్యకర్తలు నేరెళ్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు



## సత్తుపల్లి లో స్విమ్మింగ్ పోటీలు....
## 50 మందికి పైగా ప్రతిభా ప్రదర్శన...

సత్తుపల్లి మే 28 ప్రభాతవార్త

సత్తుపల్లిలోని డాల్ఫిన్ స్విమ్మింగ్ పూల్ లో గురువారం ఉత్సాహంగా స్విమ్మింగపోటీలునిర్వహించారు. ఈ పోటీలలో జూనియర్స్, సబ్‌జూనియర్స్ విభాగాలకు యాభై మందికి పైగా విద్యార్థులు పాల్గొని



తమప్రతిభనుచాటుకున్నారు.ఫ్రీస్టైల్ విభాగం లో పోటీలు నిర్వహించగా, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా స్విమ్మింగ్ వలన ఆరోగ్యానికి కలిగే ప్రయోజనాలను నిర్వాహకులువివరించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన విశ్రాంత తహసీల్దార్ వైకుంఠరావు, ఆర్మీలో సేవలందించి రిటైర్ అయిన యలమంచి కిరణ్,విశ్రాంత నీటిపారుదల శాఖ అధికారి బాబురెడ్డి మాట్లాడుతూ, పిల్లలకు స్విమ్మింగ్ ఎంతో అవసరమని తెలిపారు. అలాగే స్విమ్మింగ్ పూల్‌లో పరిశుభ్రత, భద్రత విషయంలో నిర్వాహకులు తీసుకుంటున్న కృషిని అభినందించారు.ఈ కార్యక్రమంలో డా. అశోక్, డా .కిరణ్, డా. శ్రీహరి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు దారా కృష్ణారావు , జి. రామకృష్ణ, విశ్వశాంతి స్కూల్ ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు, డాల్ఫిన్ నిర్వాహకులు పసుపులేటి అవినాష్ పాల్గొన్నారు.పోటీలలో విజేతలకు త్వరలో బహుమతులు, మెడల్స్ సర్టిఫికెట్లు అందజేస్తామని డాల్ఫిన్ స్విమ్మింగ్ పూల్ నిర్వాహకులు వెల్లడించారు.

## సత్తుపల్లి లో ఎన్టీఆర్ జయంతి వేడుకలు..

### హాజరైన ఎమ్మెల్యే, కాంగ్రెస్, దేశం, శ్రేణులు...

సత్తుపల్లి మే 28 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,ఉమ్మడిఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, నట సార్వభౌమ స్వర్గీయ ఎన్టీ రామారావు 103 వ జయంతి వేడుకలు నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు తెలుగుదేశం పార్టీనాయకులు హాజరై గురువారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ప్రధాన రహదారి పక్కన ఏర్పాటు చేసిన స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్పర్సన్ వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహానాకమల్ పాషా, బొంతు సుమలత వేణు, తెలుగుదేశం నాయకులు బొంతు శ్రీనివాసరావు, పోట్రు రామారావు, లో పాల్గొని పూలమాలవేసి ఎన్టీఆర్కు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసి తొమ్మిది నెలల కాలం లోనే అధికారాన్ని చేపట్టిన మహానీయుడు ఎన్టీ రామారావు అని కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఆయన ఆనాడు పేద ప్రజల కోసం కిలో రెండు రూపాయల పథకం, ఆడపిల్లలకు ఆస్తిలో సగభాగం, పటేల్ పట్వారి వ్యవస్థ రద్దు, మండల వ్యవస్థ, ప్రజల వద్దకు పాలన, ఇలా ఎన్నో సంస్కరణ లు చేసిన మహానుభావుడు ఎన్టీ రామారావు ఆశయాలు నెరవేరుద్దామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుర్తు చేశారు. తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా సాటి చెప్పిన మహనీయుడు ఎన్టీ రామారావుని ఆయన చేసిన సేవలు మరువలేనివిఅని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మదర్ తెరిసా కాలేజీ సాంబశివరావు, కొత్తూరు ప్రభాకర్ రావు,డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, పట్టణ అధ్యక్షుడుగాది చెన్నారావు, కాంగ్రెస్ నాయకులు చల్లగుల్ల నరసింహారావు, ఎండి కమలపాషా, పింగళి శామ్యూల్, కాంగ్రెస్ నాయకులు, తెలుగు మహిళా నాయకురాలు పోటు సరస్వతి,తెలుగుదేశం నాయకులు హాజరైన వారిలో ఉన్నారు.



## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జయంతి వేడుకలు...

### హాజరైన మాజీ మున్సిపల్ చైర్మన్...

సత్తుపల్లి మే 28 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి భారతరత్న స్వర్గీయ నందమూరి తారక రామారావు 103 వ జయంతి వేడుకలు మాజీ మున్సిపల్ చైర్మన్ కూసంపుడి మహేష్



ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు హాజరై గురువారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ప్రధాన రహదారి పక్కనున్న ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ మున్సిపల్ చైర్మన్ కె మహేష్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఏర్పాటు చేసి స్వల్ప కాలంలోనే ముఖ్యమంత్రిగా పాలన కొనసాగించిన మహా నాయకుడు తెలుగు ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిపోయారని ఆయన కొనియాడాడు. సమాజంలోని బడుగు బలహీన వర్గాలపేద ప్రజల ఆశయాల కోసం ఏర్పాటుచేసిన తెలుగుదేశం పార్టీ అని ఆయన ఆశయాలు నెరవేర్చటానికి మన వంతు కృషి చేద్దామని మహేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు అద్దంకి అనిల్, రఘు, మల్లూరు అంకమరాజు, ఎస్కె రఫీ, బిఆర్ఎస్ యూత్ నాయకులు వల్లభనేని పవన్, తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

## శంభునిగూడెం లో ఎన్టీఆర్ జయంతి వేడుకలు

.వేంసూర్,మే 28,ప్రభాతవార్త.

వేంసూర్ మండల పరిధి లోని శంభునిగూడెం గ్రామంలో గురువారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు 103 వ జయంతి వేడుకలను



ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి, స్వర్గీయ ఎన్టీఆర్ చేసిన సేవలు,సంక్షేమ కార్యక్రమాలు,మంచి పనులను గుర్తు చేసుకున్నారు.కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అర్వపల్లి.నరసింహారావు,ఉప సర్పంచ్ నాగేంద్రబాబు,మండల తెలుగుదేశం పార్టీ అనుబంధ తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొంతు.భాస్కర్‌రావు,అర్వపల్లి గోపాలరావు,నల్లమోతు మాధవరావు,జగం నరసింహారావు,కారుమంచి.శ్రీనివాసరావు,గడిపర్తి చలపతిరావు,గోద.శ్రీనివాసరావు,మధు,అర్వపల్లి మోహన్‌రావు,తదితర ముఖ్య నాయకులు,గ్రామ ప్రజలు,అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తేనేటి విందు స్వీకరించిన మున్సిపల్ చైర్మన్ ధరావత్

కల్లూరు, మే 28, పభాతవార్త.

భక్తి శ్రద్ధలకు, మానవత్వానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ సందర్భంగా పండుగ రోజున అల్లాహ్ దీవెనలతో మాజీ వార్డు సభ్యులు షేక్ మైబు ఆహ్వానం మేరకు కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ వారి గృహము కి వెళ్లి తేనేటి విందు స్వీకరించి ఆ కుటుంబ సభ్యులందరికీ ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలు కలగాలని వారి కుటుంబాన్ని ఆశీర్వదించారు. అలాగే కల్లూరు పట్టణ ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.




## సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించండి...

### ఎఐటియుసి నాయకులతో జి.ఎం స్థాయి స్టక్చర్ కమిటీ సమావేశం....

సత్తుపల్లి మే 28 ప్రభాతవార్త

సత్తుపల్లి సింగరేణి ఏరియాలో కార్మికుల ఎదుర్కొంటున్న వివిధ సమస్యలు పరిష్కరించాలనిసత్తుపల్లి జి.ఎం కార్యాలయంలో గుర్తింపు సంఘం ఎఐటియుసి నాయకులతో జి.ఎం స్థాయి స్ట్రక్చర్ కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో కార్మికులు రోజువారీగా ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎఐటియుసి నాయకులు అధికారులదృష్టికితీసుకువచ్చి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్చేశారు.సమావేశంలో ముఖ్యంగా నూతన పార్కింగ్ యార్డ్ వద్ద కార్మికులు తీవ్రమైన తాగునీటి సమస్యనుఎదుర్కొంటున్నారని, వేసవి తీవ్రత దృష్ట్యా అక్కడ శాశ్వతంగామంచినీటి సౌకర్యం కల్పించడంతో పాటు



రిఫ్రిజిరేటర్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే బేస్ వర్క్‌షాప్‌లో టెక్నీషియన్ల కొరత కారణంగా పనిభారం పెరిగి కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని, ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి పనుల నిర్వహణను మెరుగుపరచాలని తెలిపారు.సత్తుపల్లి ప్రాంత కార్మికుల సంక్షేమం కోసం సి.ఇ.ఆర్ క్లబ్ ఏర్పాటు చేయాలని, దీని ద్వారా కార్మికులకు సామాజిక, సాంస్కృతిక వినోద కార్యక్రమాలకు వేదిక లభిస్తుందని నాయకులు పేర్కొన్నారు. అదేవిధంగా జేవీఆర్ ఓసీ కార్మికులకు డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న కార్మికులకు ఇప్పటివరకు సేఫ్టీ షూస్ అందించకపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ, గనుల్లో పని చేసే ప్రతి కార్మికుడికి భద్రతా ప్రమాణాల ప్రకారం వెంటనే సేఫ్టీ షూస్ అందించాలని డిమాండ్ చేశారు.పీవీఎన్ఆర్ కాలనీలో భద్రతా పరమైన సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు కాలనీ ప్రహరీ గోడల ఎత్తు పెంచి, సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. కాలనీలో నివసిస్తున్న కార్మిక కుటుంబాల భద్రత కోసం యాజమాన్యం ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.జేవీఆర్ సి.హెచ్.పి కార్మికులు ఎదుర్కొంటున్న హెచ్ఆర్ఏ సమస్యను వెంటనే పరిష్కరించాలని, ఈ అంశంపై చాలా కాలంగా కార్మికులుఎదురుచూస్తున్నారని నాయకులు తెలిపారు. అలాగేప్రస్తుతంకొనసాగుతున్న తీవ్రమైన ఎండల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని కార్మికుల ఆరోగ్య రక్షణ కోసం షిఫ్ట్ టైమింగ్స్‌లో తగిన మార్పులు చేయాలని అధికారులను కోరారు.ఈ సందర్భంగా అధికారులు కార్మికుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి, పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో సత్తుపల్లి ఏరియా జి.ఎం చింతల శ్రీనివాస్, సత్తుపల్లి ఎఐటియుసి కార్యదర్శి సముద్రాల సుధాకర్, నాయకులు సూర్యప్రకాశ్, దార భీమయ్య, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# బౌద్ధ స్తూపంకు అంతర్జాతీయ స్థాయి గుర్తింపుకు కృషి

**మంత్రి పొంగులేటి ఆదేశాలతో సమగ్ర మాస్టర్ ప్లాన్ రూపకల్పన**

**రెండు నెలల్లో మాస్టర్ ప్లాన్ తో ప్రతిపాదనలు ప్రభుత్వానికి అందజేస్తాం**

**బౌద్ధ స్తూపం చారిత్రక క్షేత్రంలో పురాతత్వ శాఖ**

**ఉన్నత స్థాయి అధికారుల బృందం క్షేత్రస్థాయి పరిశీలన**

నేలకొండపల్లి, మే 28 (ప్రభాతవార్త):

నేలకొండపల్లి లోని బౌద్ధ మహాస్తూపాన్ని అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తును వేగవంతం చేసింది. తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటిశ్రీనివాస రెడ్డి ప్రత్యేక చొరవతో ఈ క్షేత్రం అభివృద్ధి కోసం రూ. 2.50 కోట్ల నిధులు మంజూర్ చేసిన సంగతి విధితమే. అయితే ఈ నిధులతో పాటు ఈ చారిత్రక క్షేత్రానికి అంతర్జాతీయ స్థాయి హంగులు అద్దేందుకు ఇంకా ఎంత వ్యయం అవుతుంది, ఎలాంటి పనులు చేపట్టాలనే అంశాలపై సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశించిన నేపథ్యంలో గురువారం పురాతత్వ శాఖ ఉన్నత స్థాయి అధికారుల బృందం స్థానిక బౌద్ధ స్తూపం ను క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపింది. డి.పి.ఆర్ రూపకల్పన కోసం ఉన్నత స్థాయి బృందంతెలంగాణ పురాతత్వ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాటి, బుద్ధవనం ప్రాజెక్ట్ మెంటార్ సి.ఆంజనేయ రెడ్డి నేతృత్వంలోని ఉన్నతాధికారులు, పురావస్తు నిపుణుల బృందం నేలకొండపల్లి బౌద్ధ స్తూపాన్ని విస్తృతంగా పరిశీలించింది. బౌద్ధ స్తూపం ప్రాంగణం మొత్తం కలియతిరిగి పరిశీలించింది. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.2.50 కోట్ల నిధుల వినియోగంతో పాటు, భవిష్యత్ నిధుల అంచనాలు, ల్యాండ్ స్కేపింగ్, పర్యాటక హంగుల రూపకల్పన పై నిపుణుల బృందం క్షేత్రస్థాయి లోనే సుదీర్ఘంగా సమీక్షి ంచింది.ఎన్‌జీఆర్ఐ సహకారంతో భూగర్భ సర్వేమాస్టర్ ప్లాన్‌లో భాగంగా, కేవలం ఉపరితల తవ్వకాలకే పరిమితం కాకుండా ఎన్‌జీఆర్ఐ సహకారంతో భూగర్భ జియోఫిజికల్ సర్వే నిర్వహించాలని అధికారుల బృందం నిర్ణయించింది. దీని ద్వారా భూగర్భంలో దాగివున్న చారిత్రక అవశేషాలను శాస్త్రీయంగా వెలికితీసి రక్షి ంచనున్నారు. అలాగే, పర్యాటక వసతుల విస్తరణ కోసం సుమారు నాలుగు ఎకరాల భూమిని సేకరించాలని తీర్మానించారు.ఇక్కడకు వచ్చే పర్యాటకుల కోసం చరిత్రను ప్రతిబింబించే త్రీడీ ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్, ఆడియో విజువల్ గ్యాలరీలు, ఓపెన్ ఎయిర్ అంఫీ థియేటర్, అంతర్జాతీయ స్థాయి వాకింగ్ మార్గాలు, లైటింగ్ వంటి ఆధునిక పర్యాటక వసతులు,మౌలిక వసతులను ఈ నివేదికలో చేర్చనున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదేశాల మేరకు పూర్తి వ్యయ అంచనాలతో కూడిన ఈ సమగ్ర నివేదిక ను రాబోయే రెండు నెలల్లో ప్రభుత్వానికి సమర్పిస్తామని పురాతత్వ శాఖ డైరెక్టర్ ప్రొఫెసర్ అర్జున్ రావు కుతాటి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పురాతత్వ శాఖ అధికారులు, టూరిజం అధికారులతో పాటు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఏఎంసీ మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నేలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, బచ్చలకూరి నాగరాజు, నెల్లూరి భద్రయ్య, మైసా శంకర్, వేగినాటి లక్ష్మీ ్మ నరసయ్య, గుడిబోయిన వెంకటేశ్వర్లు, ఎర్రబోయిన నరసయ్య, కూరాకుల నాగేశ్వరరావు, కోడి రెక్కల వినోద్, మన్నె నరేష్, తోట వాసు, చిట్టెంశెట్టి వెంకటేష్, మోరం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన హౌసింగ్ ఎండి విపి గౌతమ్

కూసుమంచి, మే 28(ప్రభాతవార్త ) :

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ శాఖ ఎండి విపి గౌతమ్ లబ్ధిదారులకు సూచించారు. గురువారం కూసుమంచి మండలం జీళ్లచెరువు గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను ఆయన జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లబ్ధిదారులను అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం మొదటి విడత మంజూరు చేసిన ఇండ్ల నిర్మాణాలను వేగంగా పూర్తి చేయాలని సూచించినట్లు తెలిపారు అలాగే జూన్ రెండవ తేదీ నుండి మరల రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు ప్రభుత్వం మంజూరు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసిందని అందుకు అనుగుణంగా లబ్ధిదారుల ఎంపిక నివేదికలు జిల్లా అధికారులు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం మొదటి విడత మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణాలు జిల్లావ్యాప్తంగా పూర్తికావచ్చినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా రెండో విడత మంజూరు చేయబోతున్న ఇండ్ల నిర్మాణాలు కూడా స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో జిల్లా అధికారులు మండల అధికారులు సమన్వయం చేసుకొని పూర్తి చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ శాఖ ఎండి వీపీ గౌతమ్ తో పాటు జిల్లా హౌసింగ్ అధికారులు, మండల ఏఈ, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## మత్స్య రైతులు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

కూసుమంచి, మే 28 (ప్రభాతవార్త ) :

మత్స్య రైతులు శిక్షణను సద్వినియోగం చేసుకొని చేపల పెంపకంలో లాభాలు గడించాలని శాస్త్రవేత్తలు సూచించారు. మత్స్య పరిశోధన స్థానం, పాలేరు, పి.వి నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయము హైదరాబాదు వారి ఆధ్వర్యంలో, మత్స్య శాఖ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదు వారి సహకారంతో, భారతీయ వ్యవసాయ, పరిశోధన మండలి, న్యూఢిల్లీ వారి ఆర్థిక సహకారంతో, తెలంగాణ షెడ్యూల్డ్ ట్రైబ్ షెడ్యూల్డ్ క్యాస్ట్ మత్స్య కారులకు జరుగుతున్న " జలాశయాలలో చేపల పెంపకం యాజమాన్య పద్ధతులు " అను అంశంపై 3 రోజుల నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమం 3వ రోజు గురువారం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్, పెద్దపల్లి, ములుగు, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, వరంగల్ ఖమ్మం జిల్లాల నుంచి 25 మంది మత్స్య కారులు హాజరైనారు. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం. శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ..... జలాశయాలలో చేపల పెంపకం యాజమాన్య పద్ధతుల మీద ఇక్కడ నేర్చుకున్న ప్రతి విషయాన్ని మన తెలంగాణ మత్స్య రైతులు ఆచరణలో పెట్టి మంచి లాభాలని పొందాలని కోరారు. అలాగే ఇక్కడ నేర్చుకున్న ప్రతి అంశాన్ని మీ తోటి సహచరులకు మిత్రులకు కూడా తెలియపరచాలని కోరారు. కార్యక్రమం అనంతరం శిక్షణ పొందిన రైతులకు ప్రశంస పత్రాలను అందించారు.



## తల్లాడలో ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు..

తల్లాడ 28 (ప్రభాతవార్త)

ముస్లిం సోదరులు బక్రీద్ పర్వదిన వేడుకలను తల్లాడ మండలంలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తల్లాడ మసీదులో ప్రత్యేక ప్రార్థనలు జరుపుకున్నారు. ఒకరినొకరు అలింగనం చేసుకుని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. హిందూ, ముస్లిం భాయ్ భాయ్ అంటూ స్థానికులు వారికి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మతసామరస్యానికి, స్నేహ సంబంధాలకు బక్రీద్ పండగ ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు పండుగను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు షేక్.



ఈసూబ్, అక్బర్, మస్తాన్, బాబు, గాలిబ్, సొందు, బాబా, లాల్ మియా, మెహరాజ్, డాక్టర్ సైదా, జి క్రియ , మున్నా, జానీ, అజీజ్, యాకూబ్ పాషా, ముజీద్ మోతి సాబ్, చందు పాషా, ముస్తఫా, సలీం, అజీజ్, రఫీ, అలీ, నాగులు మీరా, అన్వర్, జాన్ పాషా, బారల్లి, బాజీ, నిజాముద్దీన్, మదర , దాదా, లాల్మియా, సమీర్ యాకూబ్ పాషా సుభాని, బడే మియా, జానీ,అబ్దుల్ రెహమాన్, చిన్నారులు పాల్గొన్నారు.




## బోదులబండ లోని ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లీమ్ సోదరులు

**ఘనంగా నేలకొండపల్లిలో బక్రీద్ వేడుకలు**

నేలకొండపల్లి, మే 28 (ప్రభాతవార్త):

నేలకొండపల్లి మండలం లోని వివిధ గ్రామాలలో గురువారం ముస్లీమ్ సోదరులు బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. నేలకొండపల్లి,



బోదులబండ, కొర్లగూడెం, చెరువుమాధారం తదితర గ్రామాలలోని ఈద్గాల వద్ద ముస్లీమ్ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసారు. పరస్పర అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం, స్నేహి తులను, బంధువులను తమ ఇంటికి ఆహ్వానించి సేమియా పాయసంలను అందచేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి జమా మసీదు కమిటి అధ్యక్షుడు ఎండి మహబూబ్ అలీ, కార్యదర్శి షేక్. సుభాన్ మియా, ముస్లీమ్ సోదరులు ఎండి.వాజిద్, షేక్.షరీఫుద్దీన్, షేక్. షాకీర్, షేక్. జహీర్, రసూల్, ఆసిస్, ఖాలీద్, అబ్దుల్లా, షేక్. యాకూబ్ పాషా, ముస్తఫా, రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

నేలకొండపల్లి మే 28 (ప్రభాతవార్త):

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టి రామారావు 103వ జయంతిని పురస్కరించుకుని గురువారం నేలకొండపల్లి నందు స్థానిక పట్టణ టిడిపి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటంకు స్థానిక



పట్టణ టిడిపి అధ్యక్షుడు అక్కినేని నాగేశ్వరరావు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పి ంచారు. టిడిపి జెండాను ఆయన ఆవిష ్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పట్టణ టిడిపి అధ్యక్షుడు అక్కినేని నాగేశ్వరరావు కార్యదర్శి వీసం శ్రీనివాసరావు, స్థానిక గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ మద్దినేని మహేశ్వరరావు, టిడిపి నాయకులు సూరపనేని రామకృష్ణ, గోగినేని వెంకట సీతారామారావు, కొర్లకుంట కిరణ్, పావులూరి వెంకటేశ్వరరావు, చౌడం ప్రవీణ్, తలశిల రాధాకృష్ణ, నూతక్కి ప్రసాదు, కొల్లి అన్నపూర్ణ, సుగుణమ్మ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా మజ్జిగ పంపిణీ

నేలకొండపల్లి, మే 28 (ప్రభాతవార్త):

భక్త రామదాసు సర్వీస్ సొసైటీ మాజీ అధ్యక్షుడు తెల్లగొర్ల లింగస్వామి, దేవి నాగమణి దంపతుల చిన్న కుమార్తె తెల్లగొర్ల సౌమ్య పుట్టినరోజును పురస్కరించుకుని గురువారం నేలకొండపల్లి లోని భక్త రామదాసు సర్వీసు సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో దాహార్తులకు ఉచితంగా మజ్జిగ పంపిణీని దాత, ఆ సర్వీస్ సొసైటీ మాజీ అధ్యక్షుడు తెల్లగొర్ల లింగస్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భక్త రామదాసు సర్వీస్ సొసైటీ అధ్యక్షులు పచ్చ తిరుపతయ్య, ప్రతినిధులు ఏటుకూరి వెంకటరామారావు, బండారుపల్లి నాగేశ్వరరావు, ఖాసీం, చారి, దండా రవీంద్రబాబు, గుడిపాటి ముక్కంటి, తదితరులు పాల్గొన్నారు.



# అకాల వర్షాలతో తడిసినా ధాన్యం కొంటాం

**జిల్లా కలెక్టర్ అంకిత్**

**మిల్లుల వద్ద అన్‌లోడింగ్ ఆలస్యమైతే చర్యలు**

**రవాణా సమస్యల పరిష్కారానికి శాఖల సమన్వయం**

**కొత్తగూడెం, మే 28 ప్రభాతవార్త**

ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న అడ్డంకులను అధిగమిస్తూ ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతున్నామని జిల్లా కలెక్టర్ అంకిత్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. రవాణా, రెవెన్యూ శాఖల




సమన్వయంతో అన్ని రకాల వాహనాలను ధాన్యం రవాణాకు వినియోగిస్తున్నామని, ప్రతి రైస్ మిల్లుకు ప్రత్యేక ఇన్‌ఛార్జ్‌లను నియమించి, అదనపు హమాలీలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. మిల్లుల వద్ద అన్‌లోడింగ్ ప్రక్రియలో ఆలస్యం జరిగితే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుత అకాల వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ప్రత్యేక అలర్ట్ మెకానిజాన్ని సిద్ధం చేసిందని తెలిపారు. వర్షాల కారణంగా ధాన్యం తడిసినా రైతులు ఆందోళన చెందవద్దని, తడిసిన ధాన్యాన్ని వెంటనే గుర్తించి బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించేలా ముందస్తు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. రైతులకు ఎలాంటి నష్టం జరగనివ్వమని స్పష్టం చేశారు. రెవెన్యూ, సివిల్ సప్లై, రవాణా శాఖలు పరస్పరం సమన్వ యం చేసుకుంటూ ధాన్యం సేకరణను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక కోఆర్డినేటర్లు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.

# మేము బతికే ఉన్నాము సారూ..

**రెండు ఏండ్లుగా పింఛను రాక వృద్ధుల ఆవేదన**

**పింఛన్ కోసం వెళితే చంపేశారు**

**విచారణ లేకుండానే డెత్ సర్టిఫికెట్ నమోదు**

**రఘునాథపాలెంలో అధికారుల నిర్వాకం**

**ఖమ్మం అర్బన్, మే 28(ప్రభాత వార్త)**


మేము బ్రతికే ఉన్నాము సారూ.. మాకు పింఛను,రేషన్ బియ్యం ఇప్పించండి అంటూ ఇద్దరి వృద్దుల కొమ్ము పుల్లయ్య, కొండ్రు రాము లమ్మ ఆవేదన మండల ప్రజలను అవాకైయేలా చేసింది .రఘూ నాధ పాలెం గ్రామపంచాయతీ లో కొండ్రు రాములమ్మ భర్త కొండ్రు రాములు రెండు సంవత్సరాల క్రితం చనిపోయాడు. భర్త చనిపోవడంతో ప్రభుత్వ నుండి వచ్చే వితంతు పింఛన్ కోసం దరఖాస్తు చేసుకున్న రాములమ్మ రెండు సంవత్సరాలుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతునే ఉంది . దరఖాస్తు చేసుకున్న దగ్గర నుండి పింఛను వస్తుందేమో అని ఆశగా ఎదురుచూస్తుంది. కార్యాలయాల్లో కలిసిన ప్రతి నాయకుడిని అధికారులను వేడుకుంది. ఎవరు పట్టించుకోలేదు,రాములమ్మ కి ఇద్దరు కొడుకులు పెళ్లిళ్లయి వేరు వేరు కాపురాలు పెట్టి కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. రాములమ్మ మనవడు ఇటీవల ఆన్లైన్లో ఎందుకు పింఛన్ రావడంలేదని విచారించగా రాములమ్మ మరణించినట్లుగా ఉందని గుర్తించారు. మీ సేవలో ఎవరు దరఖాస్తు చేయకున్న మరణ ధ్రువీకరణ పత్రంతోపాటు, రేషన్ బియ్యం కూడా నిలిపివేసి అధికారులకు చేతులు దులుపుకున్నారు. బ్రతికుండగానే చంపేశారు అంటూ అధికారులను కలవగా పింఛన్ స్టేటస్ లో డెత్ గా నమోదయి ఉందని దీంతో బ్రతికి ఉండగానే చంపేశారు సారు అని అక్కడ ఉద్యోగులను కాళ్ల వెళ్ళబడి బ్రతిమిలాడుకుంది. ఇది ఖమ్మం జిల్లా రఘునాధ పాలెం మండలంలో మండల పరిషత్ కార్యాలయానికి పింఛన్ కోసం వచ్చిన వృద్ధ మహిళకు జరిగిన అన్యాయం. రఘునాధపాలెం మండలంలో వృద్ధాప్య వితంతు దివ్యాంగులకు



కొండ్రు రాములమ్మ



కొమ్ము పుల్లయ్య



బతికుండగానే డెత్ సర్టిఫికెట్

ప్రభుత్వంకి వేలాది మంది దరఖాస్తులు చేసుకుంటే అధికారులు ఆన్లైన్ లోనే నమోదు చేయలేదంటే నిరక్ష్యం ఎంత ఉందో అర్థం చేసుకోవచ్చు. మండలానికి చెందిన కొండ్రు రాములమ్మ బ్రతికి ఉండగానే చంపేసి పింఛన్ రాకుండా చేసారు. దరఖాస్తు చేసుకున్న దగ్గర నుండి పింఛన్ కోసం ఎదురుచూస్తున్న రాములమ్మకి చావు కబురు చల్లగా చెప్పారు. కళ్ళ ముందు పెన్షన్ రాలేదని కనబడుతుంటే నువ్వు చనిపోయావంటూ చేతిలో పెట్టడం తో ఒక్కసారిగా ఆందోళనకు గురైంది రాములమ్మ. ఇదే విషయమై దావాలంగ గ్రామంలో ప్రవహించడంతో బతికున్న రాములమ్మని ఎలా చంపుతారు అంటూ గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా అదే గ్రామానికి చెందిన కొమ్ము పుల్లయ్య పుల్లమ్మ అనే వృద్ధ దంపతుల్లో పుల్లమ్మ గత ఐదు సంవత్సరాల క్రితం మృతి చెందింది కానీ పుల్లమ్మకి బదులు పుల్లయ్య చనిపోయినట్లు డెత్ సర్టిఫికెట్లు మంజూరు చేశారు.పుల్లయ్య కూడా ఐదు సంవత్సరాలుగా వృద్ధాప్య పింఛన కోసం తిరుగుతుండగా అధికారుల వద్దకు వెళ్ళితే స్టేటస్ లో పని చనిపోయినట్లుగా ఉందని చెప్పడంతో ఒక్కసారిగా ఆ ముసలి గుండె ఆగినంత పనైంది.ఇలా జరగడానికి అధికారులు తప్పిదమా..? ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది తప్పిదమా..? ఏది ఏమైనాప్పటికీ వీరిద్దరు కూడా పింఛన్కు అర్హులు అనేది గ్రామస్తులు కరాకండిగా చెప్తున్నారు. వెంటనే దీనిపై కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

**మంచి పద్ధతి కాదు....అరుణ స్థానికురాలు**

మా గ్రామంలో బ్రతికుండగానే పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్న వృద్ధురాలు బ్రతికే ఉండగానే చనిపోయిందంటూ డెత్ సర్టిఫికెట్ ఇవ్వడం దారుణం. పెన్షన్ రాకున్నా మంచిదే కానీ చనిపోయినట్లు అధికారులు నిర్ధారించడం సరికాదు. అధికారులు తప్పిదాన్ని సరి చేసుకుని వెంటనే రాములమ్మకు పెన్షన్ వచ్చేలా చూడాలి.

**నా భార్య చనిపోతే నన్ను చంపేశారు....కొమ్ము పుల్లయ్య**

**చనిపోయినట్లు స్టేటస్ లో పేరు ఉన్న వ్యక్తి**

ఐదు సంవత్సరాల క్రితం కొమ్ము పుల్లమ్మ చనిపోతే అప్పటినుండి పింఛన్ కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న. తీరా చూస్తే నేను చనిపోయినట్లుగా ఉందని అధికారులు చెప్పడంతో కంగు తిన్నాను. మాకు పింఛన్ ఇప్పించండి.

**ఎంపీడీవో వివరణ....**

ఇక ఒకే గ్రామంలో ఇద్దరికీ పెన్షన్ కోసం అప్లై చేసుకున్న వారికి డెత్ సర్టిఫికెట్లు మంజూరు కావడంతో స్థానిక ఎంపీడీవో అశోకుని వివరణ కోరెందుకు ఫోన్లో అందుబాటులోకి రాలేదు.



# బడిదారిపై కంచె.. భగ్గుమన్న వివాదం..

**పట్టా భూమా..? పాఠశాల దారా?**

**ఇనుప కంచెతో పాఠశాల మార్గం మూసివేత**

**కంచె తొలగించిన స్కూల్ సిబ్బంది**

**ఇది మా పట్టా భూమే" అంటున్న వ్యాపారి అభిమన్యు సాహూ**

**ఇల్లందు, మే 28, ప్రభాతవార్త**



ఇల్లందు పట్టణంలోని ప్రముఖ మాంటిస్సోరి పాఠశాల వద్ద గురువారం ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పాఠశాలకు వెళ్లే ప్రధాన రహదారిపై వ్యాపారి అభిమన్యు ఇనుప కంచె ఏర్పాటు చేయడం, అనంతరం పాఠశాల సిబ్బంది దానిని తొలగించడం స్థానికంగా కలకలం రేపింది. ఈ ఘటనతో కొంతసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, విద్యార్థులు, తల్లిదండ్రులు ఆందోళనకు గురయ్యారు.పాఠశాల సమీపంలోని భూమి తమ కుటుంబానికి చెందిన పట్టా స్థలమని వ్యాపారి అభిమన్యు స్పష్టం చేశారు. తమ వద్ద భూమికి సంబంధించిన పూర్తి పత్రాలు ఉన్నాయని, ఈ అంశం ఇప్పటికే కోర్టు పరిధిలో ఉందని తెలిపారు. కొంతకాలంగా తమ స్థలాన్ని క్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు."ఇప్పటివరకు సహనంతో ఉన్నాం. కానీ మా భూమిని కాపాడుకునేందుకు కంచె వేయాల్సిన పరిస్థితి వచ్చింది" అని పేర్కొన్నారు.గతంలో కూడా స్థలాన్ని గుర్తిస్తూ కంచె ఏర్పాటు చేసినట్లు తెలిపిన ఆయన, ఇప్పుడు భూమి పరిమితులను స్పష్టంగా గుర్తించేందుకే ఇనుప కంచె ఏర్పాటు చేసినట్లు చెప్పారు. చట్టపరంగానే ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు.ఇక పాఠశాల యాజమాన్యం మాత్రం ఈ చర్యపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. గత 33 ఏళ్లుగా ఇదే మార్గంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది రాకపోకలు సాగిస్తున్నారని ప్రిన్సిపల్ తెలిపారు. ఇన్నేళ్లుగా ఎటువంటి వివాదం లేని మార్గాన్ని ఇప్పుడు అకస్మాత్తుగా మూసివేయడం వెనుక కారణమేంటని ప్రశ్నించారు.పాఠశాలకు వెళ్లే ప్రధాన దారిలో కంచె ఏర్పాటు చేయడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు సమాచారం. దీంతో ఆగ్రహించిన పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది కలిసి కంచెను తొలగించారు. ఈ ఘటనను గమనించిన స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకోవడంతో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది.గత కొంతకాలంగా పాఠశాల రహదారి అంశంపై ఇరువర్గాల మధ్య వివాదం కొనసాగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ విషయంలో స్థల యజమాని కోర్టును ఆశ్రయించనున్నట్లు స్పష్టం చేశారు. దీనితో బడి దారి విషయంలో పాఠశాల యాజమాన్యం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోనున్నట్లు తెలుస్తుంది. ఈ వ్యవహారం మరింత ముదిరే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరికొద్ది రోజుల్లో పాఠశాల ప్రారంభం కానుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం పాఠశాల చెట్టు ఎవరు పోకుండా దిగ్బంధనం ఏర్పాటు చేయడంతో ఆందోళన కలిగిస్తుందని తల్లిదండ్రులు వాపోతున్నారు విద్యార్థుల భద్రత, ప్రజా రాకపోకల దృష్ట్యా అధికారులు వెంటనే జోక్యం చేసుకుని సమస్యకు పరిష్కారం చూపాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## పంచాయితీలో బోర్ల మరమ్మత్తులు

**కారేపల్లి మే 28 ప్రభాతవార్త**

సింగరేణి మండల పరిధిలోని అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ లోఅప్పాయిగూడెం, బిక్యాతండ, తులిస్య తండా గ్రామంలో గల రిపేర్ లో ఉన్న హ్యాండ్ పంపుల మరమ్మతులు వారం చేపట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ దండు ప్రవీణ్ మాట్లాడుతూ భిక్య తండా గ్రామంలో గల తిరుపతమ్మ గుడి ఆవరణలో ఉన్న హ్యాండ్ పంపు మరమ్మత్తులు పూర్తి చేసామన్నారు. గ్రామంలో గల అన్ని హ్యాండ్ పంపుల పని తీరుని చూసి,అవసరాని బట్టి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ప్రజలకు త్రాగు నీటి సమస్య లేకుండా చూడటమే ప్రధాన లక్ష్యమని రానున్న రెండు రోజులో గ్రామ పంచాయతీ లో రిపేర్ లో ఉన్న అన్ని హ్యాండ్ పంపుల మరమ్మతులు చేపడతామన్నారు.నీటి సరఫరా కోసం తీసుకున్న పంచాయతీ పాలకవర్గం ప్రత్యేక చొరవకు గ్రామ ప్రజలు తిరుపతమ్మ గుడి అర్చకులు హర్షం వ్యక్తం చేశారు, గ్రామస్తులు సర్పంచ్ దండు ప్రవీణ్ పంచాయతీ కార్యదర్శి, కార్యదర్శి కృష్ణవేణి లను శాలభతో సన్మానించారు ..ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు వాంకుదోత్ రమేష్, అజ్మీరా మమత, మాలోత్ విజయ, బోర్ మెకానిక్ మోహన్ రావు, గ్రామ పంచాయతీ సిబ్బంది భద్రం సత్యం,శ్రీను మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీ రేణుక చౌదరి నిధులతో సిసి రోడ్ పనులు ప్రారంభం

**కారేపల్లి మే 28 ప్రభాతవార్త**

సింగరేణి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో రాజ్యసభ సభ్యులు మాజీ కేంద్రమంత్రి గారపాటి రేణుక చౌదరి నిధులతో సీసీ రోడ్డు పనులు గుగులోత్ బిచ్చ ఇంటి నుండి ఆలోత్ రాందాస్ ఇంటి వరకు నాలుగు లక్షల రూపాయలతో సిసి రోడ్ పనులను భాగ్యనగర్ తండ గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ గూగులోతు బీక్కు లాల్ నాయక్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఉపసర్పంచ్ మాట్లాడుతూ వెనుకబడిన గ్రామపంచాయతీలో అభివృద్ధి కొరకు రాజ్యసభ నిధులు సిసి రోడ్ కేటాయించినందుకు ఎంపీ రేణుక చౌదరి కృతజ్ఞతలు తెలిపారు. పంచాయతీలో అనేక రోడ్లు అభివృద్ధికి నోచుకోవడం లేదని మరిన్ని నిధులు కేటాయించాలని సభాముఖంగా తెలియపరిచినారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఈశ్వరి నందరాజు పోలంపల్లి మాజీ సర్పంచ్ దారావత్ బద్రునాయక్ వార్డు సభ్యులు గుగులోత్ నాగేష్, తేజావత్ భూలి, భూక్య కిషన్ నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూగులోతు హర్ష నాయక్, గుగ్గులోత్ వీరన్న, తారాచంద్, రాందాస్, బిచ్చ, ఆలోత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



## బిక్షాటన చేస్తూ నిరసన తెలిపిన వీఓఏలు

**ఏన్కూరు, మే 28, ప్రభాతవార్త :**

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ..ఇందిరా కాంతి పథకం(ఐకేపీ) పరిధిలోని వీఓ ఏ లు(గ్రామ సమైక్య సంఘాల సహాయకులు)నిరవధిక సమ్మె చేపట్టారు.మండల కేంద్రమైన ఏనుకూరులోని ఐకే పీ..వీఓఏలు నిరవధిక సమ్మెలో భాగంగా..జేఏసీ మండల అధ్యక్షులు జంపాల రమేష్ ఆధ్వర్యంలో వీఓఏలు బిక్షా టన చేస్తూ వినూత్న నిరసన తెలిపారు. ప్రభుత్వం వెంటనే తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మెను కొనసాగిస్తామని మండల కార్యదర్శి గోరంట్ల చంద్రావతి..బండెల శాంతారావు తెలిపారు.తమ సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే కాలంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తా మని హెచ్చరించారు.



## చిన్నపాకలగూడెంలోరోడ్ నిర్మించిన సర్పంచ్, ఉప సర్పంచ్...

### అభినందించిన కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా..

**.సత్తుపల్లి మే 28 ప్రభాతవార్త**

సత్తుపల్లి మండలం పాకల గూడెం గ్రామపంచాయతీలోని చిన్నపాకలగూడెం గ్రామానికి చెందిన 20 కుటుంబాల ప్రజలు గత 10 సంవత్సరాలు నుంచి సరైనరోడ్డు లేక నడవడానికి ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయం స్థానిక సర్పంచ్,ఉప సర్పంచ్ ధరావత్ సునీత కృష్ణ, చిన్న శెట్టి మాధవరావు ల దృష్టికి తీసుకురావడంతో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు స్పందించిన సర్పంచి ఉప సర్పంచులు సొంత ఖర్చులతో దాదాపు 300 మీటర్ల పొడవు 4 అడుగుల నుంచి ఐదు అడుగుల వరకు ఎత్తులో గ్రావెల్ పోసి రోడ్డు వేయటం జరిగింది. ఈ రోడ్డు నిర్మాణానికి దాదాపు రెండు లక్షల రూపాయలు సొంతంగాసర్పంచి,ఉప సర్పంచ్, ధారావత్ సునీత కృష్ణ, చిన్న శెట్టి మాధవరావులు ఖర్చు చేసి దగ్గరుండి నిర్మించారు. సరైన రహదారి లేకపోవడం వల్ల వరి పొలాల్లోని నీరంతా రావడంతో ఈ బజారులోని ప్రజలు ఇబ్బందులు పడుతూ ఉండేవారు. రాబోయే వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని ఆర్ అండ్ బి రోడ్ నుంచి పాపారావు , మారేష్ లా ఇంటి వరకు ఈ రోడ్డు నిర్మించడం జరిగింది. ప్రజల సమస్యలను అర్థం చేసుకొని మానవతా దృష్టితో ముందుకొచ్చి సొంత ఖర్చులతో రోడ్డు వేసిన సర్పంచి, ఉప సర్పంచ్లు ధారావత్ సునీత కృష్ణ, చిన్న శెట్టి మాధవరావు లను రాష్ట్ర కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఫోన్ ద్వారా వారిని అభినందించారు. రోడ్డు వేసినందుకు ఒకటో వార్డు రెండో వార్డు సభ్యులు కర్నాటి బసవయ్య కమలమ్మ, ధారావతు రమేష్, వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసారు.



## పెనుబల్లి మండలంలో ఘనంగా బక్రీద్ వేడుకలు

**పెనుబల్లి, మే 28, ప్రభాతవా**

ముస్లింలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే త్యాగాలకు ప్రత్యేక అయిన బక్రీద్ (ఈదుల్ జుహా) పండుగ వేడుకలను గురువారం పెనుబల్లి మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఉన్న మసీదుల్లో, ఈద్గా లలో ఉదయాన్నే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఒకరినొకరు ఆ లింగనం చేసుకుంటూ బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఖుర్బానీ ఏర్పాట్లు చేసి పేద ముస్లింలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామంలో ఇమాములు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.



## ఎస్.ఐ.ఆర్. గురించి అవగాహన కల్పించాలి

### బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నకిరికంటి వీరభద్రం వెల్లడి

**నేలకొండపల్లి మే 28 ప్రభాతవార్త:**




ఓటర్ల సవరణ కార్యక్రమం ఎస్.ఐ.ఆర్ పై ప్రజలకు అవగాహన కల్పించాలని బిజెపీ జిల్లా ఉపాధ్యక్షుడు నకిరికంటి వీరభద్రం వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి లోని బిజెపి పార్టీ కార్యాలయం నందు బిజెపి బూత్ లెవల్ ఏజెంట్స్ సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో నకిరికంటి వీరభద్రం మాట్లాడుతూ త్వరలో చేపట్టనున్న ఎస్.ఐ. ఆర్ కార్యక్రమంను విజయవంతం చేయాలని సూచించారు. ఎస్.ఐ. ఆర్ కార్యక్రమాన్ని కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన కోరారు. ప్రతీ కార్యకర్త బాధ్యత గా తీసుకోవాలన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టే పథకాల గురించి ఇంటింటా వివరించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, మండల ప్రధాన కార్యదర్శి మల్లెబోయిన గోవిందరావు, అధికార ప్రతినిధి సూరేపల్లి జ్ఞానరత్నం, బీజేవైయం మండల అధ్యక్షుడు తంగెళ్ల సతీష్, నాయకులు సురేష్, తేజావత్ నాగరాజు, ఎలిగేటి గిరి, పిట్టల సూరిబాబు, దివాకర్, వెంకటేష్, మూడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పశువుల అక్రమ తరలింపును అడ్డుకట్ట వేశాం

**జిల్లా వ్యాప్తంగా ఏడు చోట్ల ప్రత్యేక చెక్ పోస్ట్ లు ఏర్పాటు**

**మూడు కేంద్రాలలో 65 పశువుల స్వాధీనం,**

**కేసులు నమోదు పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ పురందర్ వెల్లడి**

**నేలకొండపల్లి, మే 28 ప్రభాతవార్త:**

బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లాలో ఎలాంటి పశువుల అక్రమ తరలింపు జరగకుండా అడ్డుకట్ట వేశామని పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి.పురందర్ వెల్లడించారు. గురువారం నేలకొండపల్లి, రాజేశ్వరపురం పశువైద్యశాలలను, చెక్ పోస్టులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో డాక్టర్ పురంధర్ మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల ను అక్రమంగా తరలింపు చేయకుండా పోలీస్, పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఇందు కోసం జిల్లాలో కూసుమంచి, ఖమ్మం రూరల్, బోనకల్, కల్లూరు, వల్లభి, తిరుమలాయపాలెంతో పాటు మొత్తం 7 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కల్లూరు, తిరుమలాయపాలెం, కామేపల్లి కేంద్రాల వద్ద మొత్తం 65 పశువులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నిర్వహాకుల పై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. బక్రీద్ సందర్భంగా పశువధ జరగకుండా పోలీస్, పశువర్ధక శాఖ అధికారులు పలుచోట్లకు వెళ్లి అడ్డుకున్నట్లు ఆయన చెప్పారు. జిల్లాలో ఉన్న 143 పశు వైద్యశాలలకు వచ్చే నెల మొదటి వారంలో మందులను అందించనున్నట్లు చెప్పారు. 75 శాతం రాయితీ పై పశుగ్రాసం విత్తనాలను సిద్ధంగా ఉంచినట్లుతెలిపారు. కావాల్సిన రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. పశువులు వడదెబ్బ తగలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. తొలకరి సీజన్ ప్రారంభం కాగానే గొంతు జబ్బు వాపుల నివారణకు టీకాల కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ భువనేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

